ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

ప్రభాత వార్త

గురువారం 31, ఆగష్టు 2023 | 16 పేజీలు





## ఉమ్మడి జిల్లా ప్రజలందరికి రాఖీ శుభాకాంక్షలు

**-మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: తోడబుట్టిన అన్నా చెల్లలు, అక్కా తమ్ముళ్ల నడుమ అనురాగ బంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ బంధన్ పండుగ సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ

2వ పేజీలో...



# ప్రేమానురాగాలకు ప్రతీక.. రక్షా బంధన్

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త : అన్నా చెలెళ్లు, అక్కా తమ్ముళ్ల ప్రేమానురాగాలు తెలిపే పండుగ రక్షాబంధన్. ఒకప్పుడు రాఖీ పండుగను ఉత్తరాదిన ఎక్కువగా జరుపుకునే వారు. క్రమేణా రాఖీ పండుగ సోదరీ సోదరుల అనురాగానికి ప్రతీకగా మారింది. జాతీయ పండుగలా దేశవ్యాప్తంగా రాఖీ పండుగను జరుపుకుంటున్నారు. సోదరులు క్షేమంగా ఉండాలని అక్కా చెల్లెళ్లు రాఖీ కట్టి ప్రేమ, ఆప్యాయతలను చాటుకుంటారు. ఇదే సందర్భంలో సోదరీమణులకు అండగా ఉంటామని అన్నదమ్ములు భరోసా ఇస్తారు. శ్రావణమాసంలో వచ్చేరక్షాబంధన్‌ను గురువారం జిల్లాలో నిర్వహించుకోనున్నారు. కష్ట సుఖాలలో తోడుండే అన్నదమ్ములతో పాటు నేస్తాలను సోదరులుగా భావిస్తూ ఆడపడుచులు రాఖీలు కట్టే వేళైంది. గురువారం రాఖీ పండుగ కావడంతో 3, 4 రోజుల ముందు నుంచే దూర ప్రాంతాలలో ఉండే సోదరుల ఇళ్లకు వెళ్లడానికి సిద్ధమైన ఆడపడుచులు రాఖీలు కొనుగోలు చేశారు. ఈసారి పండుగ కోసం విభిన్నమైన డిజైన్లలో రాఖీలు మార్కెట్‌లోకి వచ్చాయి. రాఖీల

2లో...




# మళ్లీ తెరపైకి సత్తుపల్లి జిల్లా.. ప్రస్తావన

**సత్తుపల్లి నూతన జిల్లా ఏర్పాటు కోసం మూడేళ్ల క్రితం రాజకీయ, స్వచ్ఛంద సంస్థలు, పలు వర్గాలకు చెందిన ప్రజలు తొలిదశ ఉద్యమం చేపట్టిన నేపథ్యంలో అప్పటి ప్రతిపక్ష ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, మెచ్చా నాగేశ్వరరావు ఆనాడు జిల్లా ఏర్పాటుకు హామీ ఇచ్చినప్పటికీ నేటికీ ఆ హామీలు నెరవేరలేదని, తాజాగా సత్తుపల్లి కోర్టు ఆవరణలో బుధవారం బార్ అసోసియేషన్ అధ్యక్షులు పాలపాటి శ్రీనివాససరావు అధ్యక్షతన న్యాయవాదులు సమావేశమై జిల్లా ఏర్పాటుకు మలిదశ ఉద్యమాలు చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.**

**తొలి దశ ఉద్యమంలో పట్టించుకోని ప్రభుత్వం**

**మలిదశ ఉద్యమానికి న్యాయవాదుల సన్నాహాలు**

సత్తుపల్లి, ఆగస్టు 30, ప్రభాతవార్త: గత మూడేళ్ల క్రితం జరిగిన తొలి ఉద్యమంలో జిల్లా ఏర్పాటుకు ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో నేడు అధికార పార్టీలో చేరిన సత్తుపల్లి, అశ్వారావుపేట ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, మెచ్చానాగేశ్వరరావు సత్తుపల్లి జిల్లా ఏర్పాటుకు పట్టించుకొని కృషి చేయాలని సత్తుపల్లిబార్ ఆసోసియేషన్ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. దీంతో సత్తుపల్లి జిల్లా ఏర్పాటు మరో సారి తెరపైకి వచ్చింది. సత్తుపల్లి నియోజకవర్గ ప్రజల సౌకర్యార్థం సత్తుపల్లి జిల్లా ఏర్పాటుకు సత్తుపల్లి, అశ్వారావుపేట శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య, మెచ్చా

2వ పేజీలో...



# ప్రజాక్షేత్రంలో ఉండండి

**-ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నా**

**-స్థానిక ప్రజాప్రతినిధులకు తుమ్మల దిశానిర్దేశం**

కూసుమంచి, ప్రభాతవార్త: అభిమానుల అభీష్టం మేరకు రానున్న ఎన్నికల్లో పోటీచేసి తీరుతానని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పునరుద్ఘాటించారు. నాయకులంతా ప్రజా క్షేత్రంలో ఉండాలని పిలుపునిచ్చారు. బుధవారం గండుగుల పల్లిలోని తుమ్మల నివాసానికి కూసుమంచి మండలానికి చెందిన పలు పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు భారీగా తరలివెళ్లారు. వారితో సుదీర్ఘంగా చర్చించిన తుమ్మల తాను పాలేరులో పోటీ చేసే విషయంలో ఎటువంటి అనుమానాలు అవసరం లేదని అన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రజాక్షేత్రంలో ఉండాలని పిలుపునిచ్చిన ఆయన సందర్భం వచ్చినప్పు డు జెండా, ఎజెండా గురించి నిర్ణయించుకుందామని అన్నారు. అయితే బుధవారం తుమ్మలను కలిసిన వారి లీఓ అత్యధిక శాతం కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఉండటం రాజకీయంగా తీవ్ర చర్చానీయాంశమైంది.

# ఆర్టీసీ బస్సు ఢీకొని ఇద్దరు మృతి

ఏన్కూరు, ప్రభాతవార్త మండల కేంద్రమైన ఏన్కూర్‌లో బుధవారం రాత్రి ఆర్టీసీ బస్సు బైక్‌ను ఢీకొట్టిన ఘటనలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందారు. మృతులు ఏన్కూర్ గ్రామానికి చెందిన రాకేష్, భాస్కర్‌గా గుర్తించారు.




# మున్సిపాలిటీల్లో జరుగుతున్న పనుల్లో ప్రగతి రావాలి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక**



16వ పేజీలో...

## మళ్లీ తెరపైకి సత్తుపల్లి జిల్లా ప్రస్థావన

**(మొదటి పేజీ తరువాయి..)**

నాగేశ్వరరావులు కృషి చేయాలని కోరుతూ బుధవారం అదనపు జిల్లా కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ తీర్మానం ద్వారా విజ్ఞప్తి చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు పాలపాటి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీనియర్ న్యాయవాదులు కొండపల్లి విజయ్ కుమార్, షేక్ బుజ్జిసాహెబ్, పిన్నమనేని జానకిరామారావు, మండలపు రాజేంద్ర ప్రసాద్, సీహెచ్. శేషారావు, ఆర్. సీతారామయ్యలు మాట్లాడుతూ 2016 నుండి 2018 వరకు సత్తుపల్లి ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు, న్యాయవాద, ఉపాధ్యాయ, విద్యార్థి,కార్మిక, కర్షక, వ్యాపార సంఘాలు విభిన్న రీతుల్లో 129 రోజుల పాటు ఆందోళన చేయడం జరిగిందన్నారు. తదుపరి ఆనాటి సత్తుపల్లి, అశ్వారావుపేటల ఎమ్మెల్యేల, పార్లమెంట్ సభ్యుల, శాసన మండలి సభ్యుల జిల్లా ఏర్పాటు కోరుతూ ప్రభుత్వానికి లేఖలు, 178 గ్రామర పంచాయతీల ఏకగ్రీవ తీర్మాణ లేఖలు ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందని అయిన్పటికీ జిల్లా ఏర్పాటు కాకపోవడంతో ఈ ప్రాంత ప్రజలు అసంతృప్తికి కారణమైందని ఇప్పటికైనా అనేక రెవెన్యూ డివిజన్లు, మండలాలు ప్రకటిస్తున్న నేపథ్యంలో ఈ ప్రాంత ప్రజల చిరకాల ఆకాంక్ష సత్తుపల్లి జిల్లా ఏర్పాటును ప్రభుత్వం నెరవేర్చే దిశగా సత్తుపల్లి మరియు అశ్వారావుపేటల ఎమ్మెల్యేలు, పార్లమెంట్ సభ్యులు, వివిధ హోదాలో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని లేదంటే మరల న్యాయవాదులు ఆధ్వర్యంలో మలిదశ ఉద్యమాన్ని ప్రారంభించడానికి సిద్దంగా ఉన్నామని వెనకాడే ప్రసక్తే లేదన్నారు. ఈ సమావేశంలో మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూకలకుంట రవి, సత్తుపల్లి న్యాయవాదుల సంఘం కార్యదర్శి బి.వెంకట్రావు, ఉపాధ్యక్షులు వి.రామకృష్ణ,కోశాధికారి కె వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి సాదు కృష్ణయ్య, మహిళా ప్రతినిధి కిరణ్ రంజని, బాల శిరీష, జేవీ నరేందర్, న్యాయవాదులు సీహెచ్ కృష్ణ ప్రసాద్, మల్లెపూల వెంకటేశ్వరరావు, కంచర్ల వెంకటేశ్వరరావు, మాదిరాజు రత్నాకర్, జి. వీరభద్రం, ఎస్. లక్ష్మణరావు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా ప్రజలందరికి రాఖీ శుభాకాంక్షలు

**(మొదటి పేజీ తరువాయి..)**

అజయ్‌కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ బంధాలు, రక్త సంబంధాల్లోని ఔన్నత్యాన్ని మానవ సంబంధాల్లోని పరమర్ధాన్ని రాఖీల పండుగ తెలియజేస్తుందని వెల్లడించారు. అనేక పథకాలను అమలు చేస్తూ, మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం భరోసానందిస్తూ, కేసీఆర్ ప్రతి ఇంటికి పెద్దన్నలా రక్షణగా నిలిచి, ఫలితంగా నేడు తెలంగాణ రాష్ట్రంలోని మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ, విజయ ప్రస్థానాన్ని సాగిస్తూ, దేశానికే దిక్సూచిగా నిలిచారని పేర్కొన్నారు. రాఖీ పండుగను ప్రజలంతా ప్రేమానురాగాలతో, ఆనందోత్సహాలతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

# నిధులు మంజూరు చేసినా ఎందుకు జాప్యం జరుగుతుంది

## - పనుల ప్రగతిపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం



**కొత్తగూడెం, ఆగస్టు 30 – ప్రభాతవార్త:**
ప్రత్యేక నిధులతో చేపట్టిన పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. బుధవారం ఐడీవోసీ సమావేశ మందిరంలో డీఎంఎఫ్టీ, ఎస్డీఎఫ్, ఎస్సీఏ, సీడీపీ, సీఎస్ఆర్ నిధులతో చేపట్టిన పనులపై ఇంజనీరింగ్ అధికారులు, కంపెనీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పనుల పురోగతిని ఆయా శాఖల ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు.



ఇంకనూ ప్రారంఇంచని పనులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అదనపు సిబ్బందిని ఏర్పాటుతో వేగవంతం చేయాలని అన్నారు. నిధులు మంజూరు చేసినా ఎందుకు జాప్యం జరుగుతుందని అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్, డీఆర్డీవో మధుసూధన్ రాజు, సీపీవో శ్రీనివాసరావు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## 5వ డివిజన్‌లో పర్యటించిన నగర మేయర్, సుడా చైర్మన్

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 5వ డివిజన్ నందు స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు బుధవారం నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్ పర్యటించారు. డివిజన్‌లోని కరెంటు తీగల సమస్యలపై నగర మేయర్, సుడా చైర్మన్‌ల దృష్టికి తీసుకువచ్చారు. గత 30 సంవత్సరాల నుండి నివాసం ఉంటున్న ఇండ్లపై వెళ్తున భారీ విద్యుత్ తీగల వలన భయభ్రాంతులకు గురవుతున్నామని స్థానికులు విజ్ఞప్తి చేశారు. సాధ్యమైనంత మేరకు తీగలను, కరెంటు స్తంభాలను అడ్డు తొలించాలని కోరారు. విద్యుత్ శాఖ అధికారులతో చర్చించి సమస్యను త్వరలో పరిష్కారం చేస్తామని మేయర్ అన్నారు. ఈ కార్యక్రమంలో 6వ డివిజన్ కార్పొరేటర్ నాగాండ్ల కోటేశ్వరరావు, 5వ డివిజన్ నాయకులు కోలేటి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్లు వారి సందేహాల నివృత్తికి బీఎల్‌వోలను సంప్రదించండి

## -ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్

**భద్రాచలం ప్రభాతవార్త:**
రాబోయే శాసనసభ ఎన్నికలు 2023 కొరకు ఆగస్టు 21న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటన జారీ జరిగిందని, ఈనెల 26, 27 తేదీలలో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, సెప్టెంబర్ 2, 3 తేదీలలో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహించబడుతుందని 110 పినపాక(ఎస్టి) నియోజకవర్గం, ఐటీడీఏ ప్రాజెక్టుఅధికారి ప్రతిక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున సంబంధిత పినపాక నియోజకవర్గం ఓటర్లు ఓటరు నమోదు గురించి లేదా ఎన్నికలకు సంబంధించిన విషయాలపై సహాయం కొరకు మీ పరిధిలోని బూతు లెవెల్ ఆఫీసర్లు(బిఎల్ఓ)లను సంప్రపదించి మీ సందేహాలను నివృత్తి చేసుకోవాలని, దీనికి తోడు భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కార్యాలయంలో ఓటర్ సహాయక కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని,



సదరు పినపాక నియోజకవర్గం ఓటర్లు 08743 232 244 నెంబర్‌కు ఫోన్ ద్వారా కార్యాలయ పని వేళల్లో సంప్రదించగలరని ఆయన కోరారు.

## డ్రైవర్ ఏస్.రాజయ్య మృతి పట్ల తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ సంఘం సంతాపం

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



వైద్య ఆరోగ్యశాఖలో భద్రాచలం ఏరియా హాస్పిటల్‌లో, ఖమ్మం ఏఎన్ఎం శిక్షణ కార్యలయంలో డ్రైవర్ సేవలందించిన ఎస్.రాజయ్య అనారోగ్య కారణంగా బుధవారం మృతి చెందాడు. రాజయ్య మృతికి తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు అబ్దుల్ హకీం, ముఖ్య సలహాదారులు కే.కోటేశ్వరరావు, హైస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు ఎండి.సలీం, జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి వేణుగోపాల్, అసోసియేట్ అధ్యక్షులు రామారావు, మామిడి బాబురావు, టౌన్ అధ్యక్షులు గంగన్న తదితరులు ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

# విధుల్లో ఉన్న అధికారులపై చేయి వేస్తే సహించేది లేదు

## అసిస్టెంట్ కమిషనర్ హరికృష్ణ

**ఖమ్మం క్రైం ప్రభాతవార్త :**
విధుల్లో ఉన్న ప్రభుత్వ అధికారులపై చేయి వేస్తే ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తే ఎంతటి వారైన సరే సహించేది లేదని అసిస్టెంట్ కమిషనర్ హరికృష్ణ తెలిపారు. బుధవారం ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..29.08.2023న ఒక రాజకీయ పార్టీకి చెందిన ఖమ్మం మహిళా కార్పోరేటర్‌తో ఇతర కార్యకర్తలు కలిసి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడికి పిలుపు ఇవ్వగా అందుకుగాను మున్సిపల్ కార్యాలయం నుండి భద్రత కోరినందున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, మున్సిపల్ ఆస్తులను రక్షించడానికి ఇద్దరు ఇన్‌స్పెక్టర్లు, ఇక మహిళా ఎస్ఐ,ఒక మహిళా ఏఎస్ఐ,10 మంది మహిళా



సిబ్బంది, 6 గురు పురుష సిబ్బంది ఖమ్మం మున్సిపాలిటీ కార్యాలయం వద్ద బందోబస్తుగా పెట్టడం జరిగింది. వీరిపై మహిళా కార్పోరేటర్ ఎం.మంజుల, ఆమె భర్త నరేంద్ర సహా ఇతరలు 29 మంది కలిసి గుంపుగా ఏర్పడి కార్యాలయంలో వెళ్ళేందుకు ప్రయత్నించారు. వారిని అదుపు చేసే క్రమంలో ఖమ్మం 1టౌన్ ఇన్‌స్పెక్టర్‌ను, మహిళా ఏఎస్ఐను ఇద్దరు మహిళా కానిస్టేబుళ్లను సదరు మహిళా కార్పోరేటర్ ఆమెతో ఉన్న ఇతర మహిళలు నోటితో చేతి పైన కొరకడం చేసి గోళ్ళతో గీరీ పోలీస్‌లను గాయపరిచడం జరిగింది. విది నిర్వహణలో ఉన్న పోలీస్ సిబ్బందిని గాయపరిచి విధులకు ఆటాంకం కల్పించినందుకు గాను వారిపై కేసు నమోదు చేసి ఖమ్మం టూ టౌన్ తరలించడం జరిగిందని తెలిపారు. పోలీస్ సిబ్బంది ప్రజల హక్కులు కాపాడటానికి, ప్రజల ఆస్తులను పరిరక్షించడమే ధ్యేయంగా పనిచేస్తుండగా వారిపై దాడి చేసినందుకు ఖమ్మం టౌన్ డివిజన్ పోలీస్ తరపున దాడిని ఖండిస్తున్నట్టు తెలిపారు.

## వివిధ బ్యాంకుల ద్వారా లక్ష రూపాయల రుణమాఫీ

**ప్రభాతవార్త ప్రతినిధి,నల్లగొండ:**
తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం రైతుల యొక్క పంట రుణాల మాఫీని ఒక లక్ష రూపాయల వరకు కుటుంబానికి వివిధ బ్యాంకుల ద్వారా రుణమాఫీ చేయడం జరిగింది. దీనికి సంబంధించిన కలెక్టర్ ఆదేశాల మేరకు నకిరేకట్లు మండలంలోని ఎస్‌బిఐ, ఏపిజివిబి మరియు డిసిసిబి బ్యాంకు శాఖలను సందర్శించి రుణమాఫీ పైబ్యాంక్ అధికారులు మరియు రైతులతో సంప్రదించి రైతులకు రుణమాఫీ లబ్ది చేకూరే విధంగా చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.మల్లేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు ఏ లింగయ్య, వి. నాగరాజు, బ్యాంక్ మేనేజర్‌లు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే కఠిన చర్యలు తప్పవు -ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్



భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

భద్రాచలం పోలీస్ స్టేషన్ పరిధిలో గత కొన్ని రోజుల నుండి మద్యం సేవించి వాహనాలు నడిపిన వ్యక్తులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడిన 30 మంది వాహనదారులకు బుదవారం స్థానిక భద్రాచలం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ.. తాగి వాహనాలు తీసేటప్పుడు వాహనదారులు వారి యొక్క కుటుంబసభ్యులు గురించి ఒక్కసారి ఆలోచించాలని, ఏదైనా ప్రమాదం జరిగి ఇబ్బంది పడే కంటే ఎవరూ తాగి వాహనాలు నడిపి ప్రమాదాలు జరిగి ఇబ్బంది పడే కంటే ఎవరూ తాగి వాహనాలు నడపి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని ఆయన కౌన్సిలింగ్ ద్వారా వాహనదారులకు తెలిపారు. మళ్లీ ఇదే విధంగా తాగి వాహనాలు నడిపి దొరికినట్లు అయితే వారి యొక్క లైసెన్స్ రద్దు చేయడమే కాకుండా వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని భద్రాచలం ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ హెచ్చరించారు. పట్టణంలోని వాహనదారులు ఎవరూ కూడా మద్యం సేవించి వాహనాలను నడపవద్దని ఇక నుండి ప్రతి రోజు భద్రాచలం పట్టణంలో ఏదో ఒక ప్రదేశంలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

## ఏషియన్ గేమ్స్ గోల్డ్ మెడల్ విజేత మామిడి హరికను అభినందన

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:



ఈనెల 26, 27 తేదీలలో బెంగళూరులో జరిగిన సౌత్ ఏషియన్ గేమ్స్‌లో కర్ర సాము పోటీలలో బంగారు పతకం సాధించిన మామిడి హారికను గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి శాలువాతో సన్మానించి అభినందించడం జరిగింది. భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం మండలంలోని రాజాపేట కాలనీలో 30 ఏళ్లుగా నివాసం ఉంటున్న మామిడి వీరభద్రం విజయలక్ష్మి దంపతులకు ఇద్దరు కుమార్తెలు కాగా పెద్ద కుమార్తె అయినటువంటి హారిక ఇటీవల డిగ్రీ పూర్తి చేసి బీఎల్ఐఎస్(లైబ్రరీ కంప్యూటర్ సైన్స్) కోర్సును అభ్యసిస్తూనే, ప్రభుత్వ పరీక్షలకు సన్నద్ధమవుతూనే, కర్ర సాము పోటీలలో కూడా, గతంలో ఎన్నో సార్లు పథకాలు సాధించి, ఈ సారి బంగారు పతకాన్ని సాధించడం జరిగింది. ఈనెల 26, 27 తేదీలలో బెంగళూరులో జరిగిన కర్ర సామ పోటీలలో 8 దేశాలు తపడగా ఇండియా తరపున బంగారు పథకాన్ని కైవసం చేసుకుంది. ఈ గెలుపొందిన మామిడి హారికను గుండాల ఎంపీటీసీ, వారి మిత్రులు అయినటువంటి గాలి రామ్మోహన్‌రావు(జాతీయ స్థాయి బంగారు పతక విజేత) ఇద్దరూ అభినందించడం జరిగింది. హారికను ఉద్దేశించి గుండాల ఎంపీటీసీ గొంగిడి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ఈ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడమే కాకుండా, శారీరక ధృఢత్వాన్ని కూడా పెంపొందించడమే కాకుండా, ఈ స్పోర్ట్స్‌కు సంబంధించిన ఏవైతే సర్టిఫికెట్స్ ఉన్నాయో అవి వారి యొక్క జాబ్‌కి సంబంధించి అప్లై చేసినప్పుడు మెరిట్ ఉన్న స్టూడెంట్స్ కంటే కూడా స్పోర్ట్స్ కోట ద్వారా వీరికే జాబ్స్ తొందరగా వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ రోజుల్లో మహిళలు ఇంట్లో నుంచి బయటకు వెళ్లాలంటే భయపడే ఈ రోజుల్లో ఒక మంచి క్రీడను నేర్చుకొని, దానిలో మంచి ప్రావీణ్యం సంపాదించడమే కాకుండా ఇంటర్నేషనల్ స్థాయిలో బంగారు పథకాన్ని సాధించిన, మామిడి హారికను అభినందించడంతోపాటు, ఈ విజయానికి ఎక్కువ కారణమైనటువంటి వారి తల్లిదండ్రుల పాత్ర కూడా ఎంతగానో ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు.

## పురుగు మందు సేవించి వృద్ధుడు మృతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మండల పరిధిలోని పాతనారాయణపేట గ్రామానికి చెందిన కూరం వీరయ్య (62) అనే వృద్ధుడు పురుగు మందు సేవించి మృతిచెందాడు. మృతుడు వీరయ్యకు ఇద్దరు సంతానం. భార్య గత 15 సంవత్సరాల క్రితం మృతిచెందడంతో మద్యానికి బానిసై ఇంట్లో కుటుంబసభ్యులు ఎంత చెప్పినా పెడ చెవిన పెట్టేవాడు ఈ క్రమంలో బుధవారం కొడుకు మల్లేష్ పొలం పనులకు వెళ్ళే సమయంలో వీరయ్య బాగా మద్యం తాగి తారస పడడంతో తండ్రిని మందలించాడు. దీంతో వీరయ్య మనస్థాపానికి గురై పురుగుల మందు త్రాగగా అది గమనించిన కుటుంబసభ్యులు భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతిచెందాడు. తన తండ్రి మరణంపై ఎవరి మీద అనుమానం లేదని మృతుడు కొడుకు మల్లేష్ ఫిర్యాదు చేయగా దుమ్ముగూడెం ఎస్సై కేశవరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశాడు.

## ముగ్గురు పేకాట రాయుళ్ల అరెస్టు

**- ప్రశాంతినగర్‌లో వ్యభిచార గృహంలో పోలీసుల దాడులు**

పాల్వంచ, ఆగస్టు 30 - ప్రభాతవార్త:

పాల్వంచ మండలంలోని బంగారుజాలలో పేకాట ఆడుతున్న ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఒకరు పరారీలో ఉన్నారు. వారి వద్ద నుంచి రూ.12 వేలు నగదుతో పాటు నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. అదే విధంగా మున్సిపాలిటీ పరిధిలోని ప్రశాంతినగర్ కాలనీలో ఓ వ్యభిచార గృహంలో పోలీసులు దాడులు చేయగా, ఒక నిర్వాహకురాలు, ముగ్గురు విటులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## తెలంగాణ మైనార్టీ బాలికల పాఠశాల -Iలో టీచింగ్ పోస్ట్‌కైదరఖాస్తుల ఆహ్వానం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

తెలంగాణ మైనార్టీ బాలికల పాఠశాల -1 బూర్గంపహాడ్‌లో ఖాళీగా ఉన్న టీచింగ్ పోస్ట్ (ఔట్‌సోర్సింగ్ విభాగం)లో పీజీటీ ఫిజిక్స్ సబ్జెక్టుకై భర్తీ చేయడానికి అర్హత కలిగిన అభ్యర్థుల నుండి ధరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిణి బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. 31.08.2023 నుండి 05.09.2023 వరకు ఈ ధరఖాస్తులు స్వీకరించబడతాయని తెలిపారు. అభ్యర్థులు సంబంధిత పాఠశాల నందు బయోడెటాతో పాటు విద్యార్హత నకలు సమర్పించి డెమో ఇవ్వాలని, స్త్రీలకు మాత్రమే అవకాశమని, వయస్సు 25 నుండి 44 సంవత్సరాల మధ్యలో ఉండాలని, రెండు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల భోధనాభవనం ఉండాలని, వివరాలకు 7995057880 ,9553745430 సంప్రదించాలని తెలిపారు.

## కోమటిరెడ్డి వెంకటరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం




నల్లగొండటౌన్ ఆగస్ట్ 30 ప్రభాతవార్త

నల్లగొండ అసెంబ్లీ స్థానం బిసిలకు కేటాయిస్తామని ప్రకటన చేసిన భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చిత్రపటానికి బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్‌లో కాంగ్రెస్ బిసి నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండ అసెంబ్లీ స్థానాన్ని బిసిలకు ఇప్పించి గెలిచే విధంగా ప్రచారం చేసి సోనియాగాంధీకి నల్లగొండ అసెంబ్లీ స్థానాన్ని బహుమానంగా ఇవ్వాలన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి త్యాగాన్ని బిసిలు ఎపుడు మరిచిపోరని వారికి నల్లగొండ అసెంబ్లీ స్థానాన్ని తా ్యగం చేసినందుకు బిసిలు ఎల్లపుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డికి రుణపడి ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల విజయ్‌కుమార్, సోమరాజు, కారింగ్‌నరేష్‌గౌడ్, నాగరాజు, కర్నాటి రాజు, జక్కల మహేందర్ యాదవ్, మాంద్ర యాదగిరియాదవ్, పగిళ్ల మహేష్, మండల పృధీ ్వరాజ్ రాము,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## కొత్త జనార్ధనరావుకు సతీవియోగం

నేలకొండపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త:



ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు కొత్త జనార్ధనరావు సతీవియోగంకు గురైనారు. కొత్త జనార్ధనరావు సతీమణి కొత్త సుశీల (81) బుధవారం నేలకొండపల్లి లోని స్వగృహం నందు అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మృతి సమాచారం తెల్సిన వెంటనే మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొత్త రమేష్,మండల వర్తక సంఘం అధ్యక్షుడు, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రటరీ రేగూరి హనుమంతరావు, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, పైనంపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్, మండల బిజేపి అధ్యక్షుడు మన్నె కృష్ణారావు, బిజేపి మైనార్టీమోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యుడు షేక్.షరీఫుద్దీన్, నేలకొండపలి ్ల గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, ఉపసర్పంచ్ లక్కం ఏడుకొండలు, ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య, మాజీ సర్పంచ్‌లు వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, కాంగ్రేస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు గెల్లా జగన్‌మోహన్‌రావు, బోనగిరి రామశేషయ్య, గరిణే వెంకటేశ్వరరావు, కొత్త వెంకటేశ్వరరావు, భవనాసి దుర్గారావు తదితరులు మృతురాలు కొత్త సుశీల భౌతికకాయంను సందర్శించి పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. మృతురాలు కుటు ంబ సభ్యులకు వారు తమ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు.

## బిఎస్పీ నాయకుల అరెస్ట్

కామేపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త:



కామేపల్లిలో బిఎస్పీ నాయకులను ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్ పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. సూర్యాపేటలో మహాధర్నాకుబిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పిలుపు నివ్వడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి చిప్పలపల్లి శ్రీనివాసరావు,కామేపల్లి మండల అధ్యక్షులు చిలుములశ్రీనివాసరావును ముందస్తుగా అరెస్ట్ చేశారు.అనంతరం వారిని వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు అక్రమ అరెస్ట్‌లతో ప్రభుత్వం బిఎస్పీ ఎదుగుదలను అడ్డుకోలేదన్నారు ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని,నియంతలా వ్యవహరిస్తున్న బిఆర్ఎస్‌ను ఎన్నికల్లో తరమికొట్టాలని బహుజనులకు, ప్రజలకు పిలుపు నిచ్చారు.కాగా బిఎస్పీ నాయకులను ప్రభుత్వం పోలీసుల చేత అరెస్ట్‌లకు పూనుకోవడంఎంతవరకు సమంజసమని బిఎస్పీ నాయకులు,కార్యకర్తలు ప్రశ్నించారు.ఇలాంటి చర్యలను సర్కార్ విడనాడాలని కోరారు.

## కొండలరావు మృతి తీరని లోటు

కామేపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం పెంజర మడుగు గ్రామానికి చెందిన దివంగత మండల కాంగ్రెస్ నేత కొండబాల అనంతరామయ్య కుమారుడు

కొండలరావు మృతి తీరని లోటు అని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి కృష్ణారెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,పింజరమడుగు ఎంపిటిసి నల్లమోతు లక్ష్మయ్య,సొసైటి డైరెక్టర్ గుజ్జర్లపూడి రాంబాబు,మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ అన్నారు.బుధవారం నిర్వహించిన కొండలరావు దశదిన కర్మ కార్యక్రమంలో వారు పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ చిగురు ప్రభాకర్,తాళ్లగూడెం పంచాయతీ పాలకవర్గ సభ్యులు నల్లమోతు వెంకటనర్స య్య,గంగయ్య,నల్లమోతు మురళి పాల్గొని కొండలరావుకు నివాళ్లు అర్పించారు.




# రెండవ గొర్రెలను పంపిణీ చేసిన జడ్పీటీసీ శ్రీలత

బూర్గంపహాడ్ ప్రభాతవార్త: పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు బూర్గంపహాడ్ మండల జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత రెండవ విడత గొర్రెల పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా కుల వృత్తుల అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా కుల వృత్తులు అభివృద్ధి కోసం గొల్ల యాదవులకు గొర్రెల పంపిణీ చేయటం జరుగుతుంది. బుధవారం మోరంపల్లి బంజారా పంచాయతీలో ఆరుగురు లబ్ధిదారులకు ఒక్కరికి రూ.1,70,000 విలువగల గొర్రెలను బూర్గంపహాడ్ మండల జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, ప్రధాన కార్యదర్శి జక్కం సుబ్రహ్మణ్యం, స్థానిక సర్పంచ్ భూక్యా దివ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు కైపు నాగేందర్‌రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు చేతుల పెద్ద వీరాజు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గంగుల చంద్రశేఖర్‌రెడ్డి, పశు వైద్య అధికారి రవీందర్, తదితర పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.



## అర్హులైన వారందరికి గృహలక్ష్మి అమలు చేయాలి

**-సీపీఐ పట్టణ కార్యదర్శి అకోజు సునీల్‌కుమార్**

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :




భద్రాచలం మండలంలో అర్హులైన పేదలందరికి గృహలక్ష్మి పథకాన్ని అమలు చేయాలని, అదేవిధంగా ధరఖాస్తు చేసుకున్న చేతి వృత్తుదారులందరికి బీసీ బంధు పథకం అమలు చేయాలని, కేవలం తూతూ మంత్రంగా సర్వే జరిపి రాజకీయ జోక్యంతో కొద్ది మందిని ఎంపిక చేస్తే మిగతా ప్రజలు అన్యాయం అవుతున్నారని కాబట్టి ప్రభుత్వ పథకాల్లో రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన అందరికి అమలు చేయాలని సీపీఐ పట్టణ కార్యదర్శి అకోజు సునీల్‌కుమార్ అన్నారు. బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. రాబోయే కాలంలో ప్రజలందరికి సంక్షేమ పథకాలు రాజకీయ జోక్యం లేకుండా అందాలంటే ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. అర్హులైన పేదలందరికి ప్రభుత్వ పథకాలు అందించడంలో ప్రభుత్వం విఫలమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు బల్లా సాయికుమార్, మారెడ్డి శివాజీ, చాడ శోభన్‌బాబు, కల్లూరి శ్రీరాములు, అయినాల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## గోల్డ్‌మెడల్ సాధించిన అధ్యాపకుని ఘనసన్మానం

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :



మథర్‌థెరిస్సా డిగ్రీ కళాశాలలో హిస్టరీ అధ్యాపకునిగా పనిచేయునున్న టి.నరసింహారావుకు పోస్ట్ గ్రాడ్యుయేషన్ హిస్టరీ విభాగంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం స్నేతకోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా బంగారు పతకం పొందడం జరిగింది. అట్టి అధ్యాపకున్ని కళాశాల యాజమాన్యం ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం విద్యార్థిని, విద్యార్థులు బుధవారం డిగ్రీ కళాశాలలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## భద్రాద్రి రామయ్యకు మహీంద్రా ట్రాక్టర్ బహూకరణ

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారికి హైద్రాబాద్‌కు చెందిన బన్సారిదాస్ రోషన్ రూ. 7,75,000ల విలువ గల మహీంద్ర ట్రాక్టర్‌ను విరాళంగా అందజేశారు. బుధవారం దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి, దేవస్థాన అదికారుల సమక్షంలో ఈ ట్రాక్టర్‌ను అందజేశారు.

## జానయ్య యాదవ్‌పై అక్రమ కేసులు అన్యాయం: కే.వి.రమణ

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



ఛలో సూర్యాపేట ముట్టడి కార్యక్రమానికి బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం ఉదయం సూర్యపేట ముట్టడికి బయలుదేరుటకు సిద్ధమవుతుండగా బూర్గంపహాడ్ పోలీసులు ఇంటికి వచ్చి బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కే.వి.రమణను ముందస్తు అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు కే.వి.రమణ పత్రిక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల్లో ముదిరాజ్ జనాభా దాదాపు 60 లక్షలు ఉండగా కనీసం ఒక్క ముదిరాజ్ బిడ్డకు కూడా ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి గౌరవించలేదని, అదేవిధంగా వెనుకబడిన తరగతులైన కురుమ, వడ్డెర, నాయి బ్రాహ్మణ, విశ్వబ్రాహ్మణ, ముదిరాజ్, చాకలి వంటి కులాలకు ఎమ్మెల్యే టికెట్లు ఒక్కటైనా ఇవ్వకపోవడం వారిని అవమానించడమేనని, వారిని కేవలం ఓట్లేసే యంత్రాలుగా చూడడమే అని తీవ్రంగా దుయ్యబట్టారు. సూర్యపేటలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ యాదవ్‌బిడ్డైన వట్టె జానయ్య యాదవ్ ఆశపడగా బీఆర్ఎస్ పార్టీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి అతనిపై ఒకే రోజు 70 అక్రమ కేసులు నమోదు చేసి ప్రైవేటు గుండాలతో హత్యాయత్నం గావించి పీడీ యాక్ట్ వంటి అమానవీయ కేసులన్ని నమోదు చేయడం సిగ్గుచేటని, మంత్రి జగదీశ్వర్ రెడ్డి రౌడియిజానికి భయపడేది లేదని, ఆయన రాజకీయ జీవితానికి చరమగీతం పాడే రోజు అతి దగ్గరలోనే ఉందని హితవు పలికారు.

## వలస గొత్తికోయ గ్రామం మానుగడ్డలో ఉచిత వైద్యశిభిరం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : పర్ణశాల పీహెచ్‌సీ వైద్యాధికారి డా.రేణుకారెడ్డి ఆధ్వర్యంలో ఛత్తీస్‌ఘడ్ సరిహద్దున ఉన్న దుమ్ముగూడెం మండలంలోని మానుగట్ట వలస గొత్తికోయ గ్రామంలో బుధవారం ఉచిత వైద్యశిభిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని గర్భిణీ స్త్రీలను, జ్వర పీడితులను, చిరువ్యాధి గ్రస్తులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించి దోమలు వ్యాప్తి చెందకుండా యాంటీ లార్వా ఆపరేషన్ చేశారు. ప్రజలకు వ్యక్తి గత పరిశుభ్రత, ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నలుగురు జ్వరపీడితులకు రక్తపీతలను సేకరించారు. 48 మంది సాధారణ వ్యాప్తి గ్రస్తులకు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్.వీ.అనసూర్య, ఏఎన్ఎం పార్వతి, హెల్త్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, ఆశా కార్యకర్త స్వరూపరాణి, తదితరులు పాల్గొన్నారు.

## నన్ను ఆశీర్వదించి గెలిపించండి ..

**-ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కానుకగా అసెంబ్లీ సీటు ఇవ్వాలి**

**-డా.తెల్లం వెంకట్రావు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అవకాశం ఇచ్చారని, వచ్చే ఎన్నికల్లో నన్ను ఆశీర్వదించి భద్రాచలం అసెంబ్లీ సీటును గెలిపించి రాష్ట్ర ముఖ్యమంత్రికి కానుకగా అందించేందుకు కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేయాలని బీఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావు విజ్ఞప్తి చేశారు. మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి డా.తెల్లం వెంకట్రావు బుధవారం సందర్శించి ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలతో మాట్లాడుతూ .. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే పార్టీ గెలుపుకు పునాదులుగా పనిచేస్తాయని, గ్రామాల్లో ప్రజలను చైతన్యవంతం చేసి బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలకు, రైతులకు సంక్షేమం కోసం ప్రవేశ పెట్టిన పథకాలపై అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబాటుకు కారణాలు, అధికార పార్టీ ఎమ్మెల్యే లేకపోవడమేనని ఆయన గుర్తుచేశారు. దుమ్ముగూడెం మండలంలోని నాయకులు, ప్రతి కార్యకర్త కలిసి మెలిసి పనిచేసి వచ్చే ఎన్నికల్లో మండలంలోనే అత్యధిక మెజార్టీ బీఆర్ఎస్ పార్టీకి వచ్చేలా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. లక్ష్మీనగరం పార్టీ కార్యాలయానికి వచ్చిన డా.తెల్లం వెంకట్రావును పలువురు నాయకులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేసులక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, మండల కార్యదర్శి కణితి రాముడు, ఎం.డీ.జానిపాషా, తనికి కామేష్, అపకా వీరాజు, సర్పంచ్‌లు మట్టా వెంకటేశ్వరరావు, సోడి జ్యోతి, కారం జయ, నూపా సుమిత్ర, తెల్లం రామకృష్ణ, కాటిబోయిన వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ తెల్లం భీమరాజు, కాలువ పూర్ణయ్య, మడకం భూపతి, కోండ్రు నర్సింహారావు, వాగే వెంకటేశ్వరరావు, దామెర్ల శ్రీనివాసరావు, కొప్పుల సాగర్, మోతుకూరి శ్రీకాంత్, పొడుతూరి నాగరాజు, జిలకర గంగరాజు, కెల్లా శేఖర్, జుంజురి జైసింహా తదితర నాయకులు పాల్గొన్నారు.

## రామాలయం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదానానికి విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి ఖమ్మం పట్టణానికి చెందిన ఎన్.వసంతకుమారి రూ.1,01,111లను విరాళంగా సమర్పించారు. బుధవారం శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన దర్శనానంతరం ఈ విరాళాన్ని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవికి అందజేశారు. ఈ సందర్భంగా వేదపండితులు దేవస్థాన ఆవరణంలో శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు.

# బిఆర్ఎస్ కంచుకోటగా మధిర నియోజకవర్గం

## -గోవిందాపురం (ఎల్) గ్రామంలో కాంగ్రెస్, టిడిపికి మరోషాక్

### -బిఆర్ఎస్‌లోకి 15 కుటుంబాలు చేరిక -కండువా కప్పి ఆహ్వానించిన జడ్‌పి చైర్మన్ లింగాల కమల్‌రాజు



ప్రభాతవార్త బోనకల్ ఆగస్టు 30

మండలంలోని గోవిందాపురం (ఎల్) గ్రామంలో కాంగ్రెస్, టిడిపి పార్టీల నుంచి 15 కుటుంబాలు బిఆర్ఎస్‌లో చేరాయి. బుధవారం జడ్‌పి చైర్మన్ లింగాల కమల్‌రాజు వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా లింగాల కమలరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చూసి పెద్దఎత్తున బిఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి మధిర నియోజకవర్గంలో పాతర వేసే రోజులు వచ్చాయని, అందుబాటులో లేని, ప్రజల కష్ట సుఖాల్లో పాలు పంచుకోని వారు ఎన్నికల సమయంలో వచ్చి మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకునే నాయకులను ప్రజలు తరిమి కొట్టాలని అన్నారు. పార్టీలో చేరిన కొత్తవారు. పాత వారు కలిసి కట్టుగా పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వజ్రాల మల్లాచారి, దేగల ప్రభాకర్, దేగల పార్వతి, మంద సతీష్, ముత్తారపు చందు, జెట్టం డేవిడ్, నరుకుల్లా మాధరావు, కుక్కల ప్రవీణ్, నారపోగు హరీష్, హెచ్చు కోటేశ్వరరావు, 15 కుటుంబాల వారు, గ్రామ అధ్యక్షులు ముత్తారపు వెంకటి, మధిర ఎఎంసి డైరెక్టర్ కంచర్ల బాబు, యూత్ నాయకులు జెట్టం వీరబాబు, జెట్టం రాజకుమార్, ఇరుగు సురేష్, కుక్కల పుల్లయ్య, కుక్కల భూషి, ఇరుగు ఏసుపాదం, ఆదూరి రాధాకృష్ణ, ఆదూరి నాగేష్, ఆదూరి రమేష్, జల్లి యాకూబ్, కోట జకరయ్య, ఏసుపోగు సురేష్, చాపల మదుగు రవీంద్ర, దేగల కరుణాకర్, గుడ్డటి చిరంజవి, కొరిమి ఆదాం, కన్నెపోగు మల్లేష్, తాటికొండ కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేటలో మొదలైన రాజకీయ సందడి

### పరోక్ష ప్రచారానికి శ్రీకారం చుట్టిన నేతలు

నర్సంపేట- ప్రభాతవార్త:





రెండు నెలల్లో శాసన సభ ఎన్నికలకు నోటిఫికేషన్ రానున్నందున నర్సంపేట నియోజకవర్గంలో రాజకీయ సందడి మొదలైంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే రాజకీయ ప్రాధాన్యత సంతరించుకున్న నర్సంపేట శాసన సభ ఎన్నికలు ఎప్పుడైన రసవత్తరంగా కొనసాగుతాయని దశాబ్ద కాలం నుంచి ఈ నియోజకవర్గంలో ప్రధాన పార్టీల నుంచి రెడ్డిల ఆదిపత్యమే కొనసాగింది. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఆరు నెలల ముందు నుంచే నాయకులు తమ రాజకీయ కార్యకలాపాలకు శ్రీకారం చుడుతూ తమదైన శైలిలో ప్రచారాలు నిర్వహిస్తుంటారు. ముఖ్యంగా ప్రస్తుత రాజకీయ పరిణామాల దృష్ట్యా నర్సంపేటలో కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్యనే ప్రధాన పోటి ఉంటుంది. ఈ సారి భారతీయ జనతా పార్టీ తరుపున మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి బరిలో నిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీల మధ్య జరిగిన తగ్గా పోరులో కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డిపై టిఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి 16ఓట్ల మెజారిటితో గెలుపొందారు. 1994 నుంచి నేటి వరకు నర్సంపేట స్థానం జనరల్‌కు కేటాయించినందున రెడ్డి కులస్తులే భరిలో నిలుస్తున్నారు. 1994లో రేవూరి ప్రకాష్‌రెడ్డి బరిలో నిలిచినందున వరుసగా రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2004లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కంబంపాటి లక్ష్మారెడ్డి గెలుపొందారు. తిరిగి 2009లో రేవూరి ప్రకాష్‌రెడ్డి ఎమ్మెల్యే గెలుపొందగా ప్రత్యేక తెలంగాణ ఆవిర్భవించిన 2014లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున మాధవరెడ్డికి టిక్కెట్ రాకపోవడంతో టిఆర్ఎస్ అభ్యర్థి పెద్దిసుదర్శన్‌రెడ్డిపై అనూహ్యంగా విజయం సాధించారు. 2018 ఎన్నికల్లో గెలుపొందిన పెద్ది సుదర్శన్‌రెడ్డి గత నాలుగున్నరేళ్ల కాలంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోతూ ముఖ్యమంత్రి కేసిఆర్, మంత్రులను ఒప్పించి ప్రత్యేక నిధులు మంజూరి చేయించి అభివృద్ధికి పాటుపడుతూ తనదైన ముద్ర వేసుకున్నారు. ఇకపోతే కాంగ్రెస్ పార్టీ తరుపున మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అధికారం లేకపోయినప్పటికి ప్రజల్లో ఉంటూ పార్టీ కార్యకలాపాలు కొనసాగిస్తూ ముందుకు సాగుతున్నారు. 2018లో మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో పోటీచేసి ఓడిపోయారు. గత రెండు సంవత్సరాల క్రితం బిజెపి పార్టీ తీర్థం పుచ్చుకున్న రేవూరి ప్రకాష్‌రెడ్డి ఈ సారి నర్సంపేట నుండి ఆ పార్టీలోనుంచి భరిలో దిగి పోటీ చేయనున్నట్లు ప్రయత్నం చేస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీకి సంబందించిన 115 అసెంబ్లీ స్థానాల్లో పెద్ది సుదర్శన్‌రెడ్డి పేరు ఖరారైంది. ఇకపోతే కాంగ్రెస్ పార్టీ తరుపున దొంతి మాధవరెడ్డిని ఖరారు చేసినట్లు అదిష్టానం నుంచి సంకేతాలు వచ్చాయి. ఇక బిజెపి నుంచి రేవూరి ప్రకాష్‌రెడ్డి బరిలో నిలవడం ఖాయమని తెలుస్తుంది. వీరు ముగ్గురు నర్సంపేట నియోజకవర్గంలో రాజకీయ అనుభవం కలిగిన వ్యక్తులే ఎవరికి వారు బలమైన క్యాడర్‌తో ముందుకు పోతున్నారు. మరోసారి గెలుపు నాదేనని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రచారం చేసుకుంటూ పలు కార్యక్రమాలను నిర్వహిస్తూ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. రోజుకో ప్రభుత్వ కార్యక్రమాన్ని చేపడుతూ ప్రజల మద్దతు పొందుతున్నారు. మూడోసారి అధికారంలోకి రావాలనే లక్ష్యంతో టిఆర్ఎస్ ప్రభుత్వం దళితబందు, బీసీబందు, గృహలక్ష్మి పథకాలు ప్రవేశపెట్టగా ఈ పథకాల ఆకర్షణతో వివిధ పార్టీల నుంచి బిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు జరుగుతున్నాయి. ఇదిలా ఉంటే దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ పార్టీ తరుపున భరిలో నిలిచే దొంతి మాధవరెడ్డి గత ఐదేళ్లలో చేసిన అభివృద్ధిని గుర్తు చేసుకుంటూ బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను విస్తృతంగా ప్రచారం చేస్తూ పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా దళితులకు మూడు ఎకరాల భూమి, డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ, మిషన్ భగీరథ పథకంతో పాటు ఇతర అమలు కాని పథకాలను ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం కొనసాగిస్తూ కార్యకర్తల్లో మనోభావాలను పెంపొందించుకుంటూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చేపట్టబోయే పథకాలను ఇప్పటికే ఇంటింటా ప్రచారం చేస్తూ ముందుకు పోతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను క్యాచ్ చేసుకొని ముందుకు సాగుతున్నారు. ఇక బిజెపి పార్టీ నుంచి భరిలో నిలిచిన రేవూరి ప్రకాష్‌రెడ్డి ఏడాది కాలం నుంచి నియోజకవర్గంలో పార్టీ భలోపేతం చేసే కార్యక్రమాలను చేపడుతూ ముందుకు పోతున్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో ఉన్న పాత తెలుగుదేశం క్యాడర్‌ను అంతటిని ఏకం చేస్తూ పార్టీ కార్యకలాపాలను కొనసాగిస్తూ ముందుకు పోతున్నారు. తాను మూడు సార్లు ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో చేసిన అభివృద్ధే తనను గెలిపిస్తుందని అభివృద్ధిపై ప్రజల్లో చర్చకు సిద్దమని పలుమార్లు తన ప్రత్యర్థులకు సవాలు విసిరారు. నియోజకవర్గంలో బిజెపి పార్టీ అంతగా లేకపోయినప్పటికి ప్రకాష్‌రెడ్డి గతంలో ఉన్నత తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను, శ్రేణులను పార్టీలోకి రప్పించి అంతకు ముందు బిజెపి నాయకులతో కలిసి ముందుకు పోతున్నారు. ఏదేమైనప్పటికి ఈ ముగ్గురు మూడు పార్టీల నుంచి భరిలోకి దిగడం ఖాయమని ఖరారైంది. గెలుపు విషయానికి వస్తే కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల మధ్యనే ప్రధాన పోటి ఉందని రేవూరి ప్రకాష్‌రెడ్డి తన ఓటు బ్యాంకును కాపాడుకుంటే ఏ పార్టీ లాభ పడుతుందనే అంచనాలను రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్యనే ప్రధాన పోటీ ఉందనే భావన నియోజకవర్గం రాజకీయ నాయకులు, మేదావులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ ముగ్గురు నాయకులు తమదైన పద్దతుల్లో కార్యక్రమాలు చేపడుతూ ముందుకు పోతున్నారు.




## 'భరత్'శ్రీనిధి' విద్యాసంస్థల్లో రాఖీ వేడుకలు



మధిర,ఆగస్టు30ప్రభాతవార్త

రక్షాబంధన్ ను పురస్కరించుకుని బుధవారం పట్టణంలోని భరత్‌విద్యాసంస్థల్లో, ఆత్కూర్ లోని శ్రీనిధిస్కూల్‌లో విద్యార్థులకు విద్యార్థినీలు రాఖీలను కట్టి సోదరభావాన్ని చాటారు. భరత్ విద్యాసంస్థల అధినేత శీలంవెంకటరెడ్డి విద్యాలత ల ఆధ్వర్యంలో పాఠశాలలో ఈవేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మీయతానురాగాలు, రక్షాబంధన్ విశిష్టతను ఆవశ్యకతను వివరించారు. విద్యార్థులు సోదరభావంతో తమతోటి విద్యార్థినిల పట్ల వ్యవహరిస్తూ సమాజంలో అన్నాచెల్లెల బంధాన్ని, స్నేహబంధాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ జింకలకోటేశ్వరరావు, డీన్‌రవీందర్‌రెడ్డి, ఉమా, స్రవంతి, నాగరాజు, పాషా, అజీం, గణేష్, శశికళ, భాస్కర్ తదితరులు ఉన్నారు. అలాగే శ్రీనిధి పాఠశాలలో డైరెక్టర్ అంజన్‌బాబు ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు రాఖీలను కట్టి ఒకరికొకరు సంతోషాన్ని పంచుకున్నారు. ఈకార్యక్రమంలో అంజన్‌బాబు మాట్లాడుతూ రక్షాబంధన్ సోదరసోదరిమణుల మధ్య ఉన్న ప్రేమను చాటిచెప్పేందుకు అత్యంత విశిష్ఠంగా జరుపుకునే పండుగ అన్నారు. ఎంతటి క్లిష్టపరిస్థితుల్లోనైనా తమకు అభయం ఇస్తాడన్న నమ్మకంతో తమకు రక్షణగా ఉంటాడని సోదరులకు సోదరిలు కట్టేదే రక్షాబంధన్ అన్నారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్ చందు, వెంకటనారాయణ, అధ్యాపకబృందం పాల్గొన్నారు.

## విద్యార్థులు ఓటుహక్కు ప్రాధాన్యతను గుర్తించాలి

### -అవగాహన సదస్సులో ఆర్డీవో గణేష్




మధిర,ఆగస్టు30ప్రభాతవార్త

దేశాన్ని వెన్నముఖగా ప్రజలకు స్వచ్ఛమైన పరిపాలనను పారదర్శకమైన పాలకులను ఎన్నుకునేందుకు ప్రజాస్వామ్య విధానంలో బాగంగా రాజ్యాంగం ద్వారా కల్పించబడిన ఓటుహక్కు పై విద్యార్థులు, యువత అవగాహన కలిగి ఉండాలని ఖమ్మం ఆర్డీవో గణేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వజూనియర్, డిగ్రీ కళాశాల విద్యారులతో సంయుక్తంగా నిర్వహించిన ఓటుహక్కు- ఆవశ్యకత అంశంపై ఆయన విద్యార్థులకు అవగాహన కల్పించారు. 18ఏళ్ళు నిండిన విద్యార్థులు ఓటరుగా తమ హక్కుకోసం నమోదు చేసుకోవడంతో పాటు ఓటును వినియోగించుకోవాలన్నారు. విద్యార్థులందరు దేశానికి భవిష్యత్ నిర్ధేశకులుగా ఉండనున్నారని, వీరి ద్వారానే భావి భారత దేశం ప్రజాస్వామ్య దేశంలో ప్రపంచదేశాల్లో అగ్రబాగాన నిలవాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ ఎఎల్ఎన్‌శాస్త్రి, వైస్‌ప్రిన్సిపాల్ రవి, జూనియర్ కళాశాలప్రిన్సిపాల్ జయదాసు, జ్యోతి, ఇందిర, సుజాత అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




# అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు

*కొత్తగూడెం, ఆగష్టు 30 - ప్రభాతవార్త:*
మున్సిపాలిటీ పరిధిలోని రామవరంలోని పలు వార్డుల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు శంకుస్థాపనలు చేశారు. ఒకవైపు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయడంతో పాటు మరోవైపు పాదయాత్రల ద్వారా ప్రజలకు ఎమ్మెల్యే చేరువవుతున్నారు. జనం కోసం వనమా... వనమా కోసం జనం అనే విధంగా పర్యటనలు చేస్తున్నారు. రూ.30 కోట్ల అబివృద్ధి పనులకు ఆయన భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. చివరి రక్తపు బొట్టు వరకు కొత్తగూడెం ప్రరజలకు సేవ చేస్తానని, ప్రజలే దేవుళ్ల నేను పూజారిని మాత్రమేనని అన్నారు. కేసీఆర్, కేటీఆర్‌లను ఆదర్శమే తన మార్గం అని, నేనున్నా లేకున్నా అభివృద్ధి చిరస్మరణీయంగా నిలిచిపోవాలన్నదే



నా ధ్యేయం అన్నారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, కౌన్సిలర్లు మోరె రూప, కూరపాటి విజయలక్ష్మి, కోలాపురి ధర్మరాజు, వేముల ప్రసాద్, పల్లపు లక్ష్మణ్, పులి గీత తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు అండగా టీడీపీ రాష్ట్ర నాయకులు రామిని హరీష్

*జనగామ టౌన్, ఆగష్టు 30, ప్రభాతవార్త:*



జనగామ జిల్లాకేంద్రంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు, స్వచ్ఛంద సేవకులు రామిని హరీష్ ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటు వారికి అండగా నిలుస్తున్నారు. ఇటీవల జనగామకు చెందిన ఇరువురు యువకులు ప్రమాదవశాత్తు కాళ్ల విరిగి ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా బుధవారం వారిని రామిని హరీష్ పరామర్శించారు. ఈసందర్భంగా ఆ ఇరువురు యువకుల కుటుంబాలకు ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున ఆర్థికసాయం అందించారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులు హరీష్‌కు ధన్యవాదాలు తెలియచేశారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

*స్టేషన్‌ఘన్‌పూర్, ఆగష్టు 30, ప్రభాతవార్త:*
మండలంలోని రాఘవాపూర్ గ్రామానికిచెందిన బట్టమేకల వెంకటయ్య యాదవ్ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతిచెందారు. ఈసందర్భంగా



టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర కుమారుడు ఇమాన్యుయల్ రాజు బుధవారం మృతుడి కుటుం సభ్యులను పరామర్శించి కొంత ఆర్థికసాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి చింత ఎల్లయ్య, కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు సింగపురం వెంకటయ్య, మాజీ మండల అధ్యక్షుడు కత్తుల కట్టయ్య, ప్రధాన కార్యదర్శి సింగపురం నాగయ్య, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు నలిమేల ఏలియా, యూత్‌కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఐలపాక శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ మారపాక వసంత్, నాయకులు చేపూరి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు వ్యక్తులకు జైలు శిక్ష

*తరిగొప్పుల, ఆగష్టు 30, ప్రభాతవార్త:*



ట్రాక్టర్ సాయంతో సాగుచేస్తున్న పత్తిపంటను ధ్వంం చేసిన కేసులో మండలకేంద్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులను 14రోజులు రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు. మండలకేంద్రం శివారులోని సర్వేనంబర్ 213లోగల 25గుంటల భూమిని నర్సాపూర్ గ్రామానికిచెందిన ఎంగల మల్లేశ్ మండలకేంద్రానికి చెందిన యాటెల్లి సుదర్శనం వద్ద 2009వ సంవత్సరంలో కొనుగోలు చేసి సాగు చేసుకుంటున్నాడు. ఇట్టి 25గుంటల భూమిని యాటెల్లి సుదర్శనం తన కుమార్తె పేరున రిజిస్ట్రేషన్‌గా ఉన్న భూమి ఎంగళ మల్లేశం పత్తిసాగు చేస్తున్న క్రమంలో దామెర నూతన కుమార్, ఎడ్ల నవీన్ ట్రాక్టర్ సహాయంతో పత్తిపంటను నాశనం చేసినందున బాధిత రైతు ఎంగల మల్లేశం ఫిర్యాదు మేరకు వారిపై కేసు నమోదు చేసి న్యాయస్థానం ముందు హాజరు పర్చగా ఎడ్లనవీన్, దామెర నూతన్‌కుమార్‌కు 14రోజులు రిమాండ్ విధించినట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు.

## మహాధర్నాను విజయవంతం చేయండి

*పాలకుర్తి, ఆగష్టు 30, ప్రభాతవార్త:*
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలకు నిరసనగా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ యుఎస్‌పీసీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు సెప్టెంబరు 1వ తేదీన హైదరాబాద్‌లో జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని బుధవారం మండలకేంద్రంలో వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్ విధానం మీద స్పష్టతను ఇవ్వాలని, నూతన పీఆర్‌సీకి కమిటీ వేయాలని, కేంద్ర ప్రభుత్వం నూతన విద్యావిధానం పేరుతో తెచ్చిన నెప్ 2020ని రద్దుచేయాలని, ఇన్‌కమ్ టాక్స్ పరిధిని 8లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ భాగస్వామ్య సంఘాల నాయకులు చిక్కుడు శ్రీనివాస్, టి.హేమలత, వి.బాబయ్య, సిహెచ్.రమేష్, ఇమ్మడి అశోక్, వెంకటేశ్వర్లు, వెంకటనర్సయ్య, చిదురాల శ్రీనివాస్, ఎండి.షరీఫ్, డి.రాములు, తోట వెంకట్, శాగ నర్సయ్య, గంధసిరి ప్రసాద్, వై.విజయరాణి, ఆర్.సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ భవన భూమిపూజ

*తరిగొప్పుల, ఆగష్టు 30, ప్రభాతవార్త:*



మండలంలోని అబ్దుల్ నాగారం గ్రామంలో గ్రామాభివృద్ధి ప్రధాత అర్జుల సంపత్‌రెడ్డి ఆధ్వర్యంలో ముదిరాజ్ కమిటీ హాల్ భవన నిర్మాణంకోసం భూమిపూజను బుధవారం చేశారు. ఈసందర్భంగా సంపత్‌రెడ్డి మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తులకు ఎమ్మెల్యే ముత్తిరెడినడ యాదగిరిరెడ్డి పెద్దపీట వేశారని తెలియచేస్తు రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని తెలియచేశారు. గ్రామ ఉపసర్పంచ్, ఎస్ఎంసీ చైర్మన్ నీల సంపత్, టీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు భోగ శ్రీనివాస్, వార్డుసభ్యులు ఐలయ్య, భాషబోయిన వెంకట సిదనదయ్య, పంచాయతీ కార్యదర్శి భూక్య లింగం తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్‌తో పనేంటి.. జారెపై జోరందుకున్న విమర్శలు

**- మొన్నటి వరకు కార్యకర్తలను పట్టించుకోవడం లేదంటూ ఆరోపణలు**

**- ఇప్పుడు ప్రెస్‌తో పని లేనట్లు ఆరోపణలు**

*చంద్రుగొండ, ఆగష్టు 30 - ప్రభాతవార్త:*
మాజీఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడు, అశ్వారావుపేట నియోజకవర్గం కాబోయే కాంగ్రెస్ అభ్యర్థి జారె ఆదినారాయణపై మండలంలో ఆరోపణలు జోరందుకున్నాయి. ఇప్పటికే కార్యకర్తలను పట్టించుకోవడం లేదంటూ మీడియా ఎదుట పలువురు ఆవేదన వ్యక్తం చేసిన విషయం పాఠకులకు విధితమే. అదికార పార్టీలో ఉన్నప్పుడు మండలంలో కార్యకర్తలు అదే విధంగా పత్రిక మిత్రులకు పలకరింపులు ఉండేవి ఈ మధ్యకాలంలో కాంగ్రెస్ కండువా కప్పుకోవడంతో కళ్లు కావడం ఎక్కిన విధంగా మండలంలో ఆయన వెంట ఉండే ఆ నలుగురు ఫోన్ తప్ప గ్రామాల్లో ఉండే కార్యకర్తలు ఫోన్‌కు ఆఖరికి పక్కన కూర్చున్న కార్యకర్తలను కూడా పట్టించుకోవడం లేదంటూ ఆరోపణలు ఉన్నాయి. అది మొన్నటి వరకు ప్రస్తుతం సారు తీరు మారినట్లుగా ఇల్లు అలికితే పండుగ వచ్చినట్లుగా ఏమో తెలియదు కానీ తనకు తానే ఎమ్మెల్యేగా ఊహించుకుంటూ ఏకంగా ప్రెస్‌తో కూడా పని లేదన్న విధంగా మండలంలో జరుగుతున్న కార్యక్రమాల్లో సార్ పాల్గొన్న



సందర్భంలో సైతం పాత్రికేయులు సమాచారంతో పాటు పట్టించుకోకపోవడం, ఫోన్‌లో కూడా స్పందించకపోవడంపై చంద్రుగొండలో కొందరు సీనియర్ జర్నలిస్టులు జారెపై గుర్రుగా ఉన్నట్లు తెలుస్తుంది. ప్రెస్‌తో పెట్టుకున్న వాళ్లందరూ ఎక్కడ ఉన్నారు... తెలుసుకోవాలంటూ దీరా తీసినట్లు తెలుస్తుంది. కనీసం ప్రెస్‌కు సమాచారం ఇవ్వకపోవడం చూస్తే కార్యకర్తలు అన్నట్లుగా అధికారం రాకముందే ఇంత బిజీగా ఉంటే నిజంగా జారె గెలిచి ఎమ్మెల్యే అయితే మండలాన్ని మర్చిపోయినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదేమోనని ఆ పార్టీ సీనియర్ నాయకులు చర్చించుకోవడం గమనార్హం. అధికార పార్టీకి ధీటుగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల్లో మమేకమై ఎలాగైనా ప్రజలను ఆకుట్టకునే విధంగా సేవా కార్యక్రమాల్లో భాగంగా మండలంలోని తిప్పనపల్లి గ్రామంలో మహ్మద్‌నగర్‌లో విష జ్వరాలతో మంచాలకే పరిమితమైన కుటుంబాలకు బియ్యం, నిత్యావసరాలు పంపిణీ చేశారు. దానికి ధీటుగా సుమారు 140 కుటుంబాలకు 10కేజీల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు అందజేసే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి జారె ముఖ్య అతిథిగా పాల్గొని తమ వర్గీయులతో గ్రామంలోని ఆ కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. అలాంటి చక్కటి కార్యక్రమం సైతం ప్రెస్‌కు తెలపకపోవడం చూస్తే జారె గెలుపునకు ప్రెస్‌తో పని లేనట్లు తేటతెల్లమైంది. ఇదిలా ఉండగా మండలంలో జరుగుతున్న కార్యక్రమాలకు జారె పాల్గొన్న కార్యక్రమాలన్నింటికీ అధికార పార్టీకి చెందిన పత్రిక రిపోర్టర్‌తో ఒక్కరితోనే గతంలో మాదిరిగా మెలగడం సమాచారం ఇవ్వడం మిగిలిన విలేఖరులతో పనిలేనట్లుగా జారె ప్రవర్తన మార్చుకోవాలంటూ ఆయన వెంట తిరుగుతున్న సీనియర్ నాయకులు హెచ్చరించినట్లు సమాచారం. ప్రెస్‌తో అందరితో కలిసి పోవాలని ఆ పార్టీ కార్యకర్తలు సీనియర్ నాయకులు చెప్పినా జారెలో జర అంత అయినా ఫలితం లేదంటూ ఆయన వెంట తిరిగి నాయకులు తలలు పట్టుకుంటున్నారు. వారు కూడా అసంతృప్తితోనే ఉన్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. వారి అభిమాని శ్రీనివాసరెడ్డి కోసమే జారెని భరిస్తున్నామంటూ చెప్పుకున్న సంఘటనలు కోకొల్లలుగా ఉన్నాయి. చూడాలి మరి ఇప్పటికైనా జారె జాగ్రత్త పడకపోతే మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత అదే పార్టీ అభ్యర్థి తాటి వచ్చి తన్నుకుపోవచ్చు అంటూ విశ్వసనీయ సమాచారం.

# సమ్మె చేస్తున్న సెకండ్ ఏఎన్ఎంలకు బెదిరింపులు

కొత్తగూడెం టౌన్, ఆగష్టు 30 - ప్రభాతవార్త:

భద్రాద్రి జిల్లా కలెక్టరేట్ ధర్నా చౌక్ నిరసన శిబిరం వచ్చి సమ్మె చేస్తున్న సెకండ్ ఏఎన్ఎంలను బెదిరింపులకు పాల్పడిన జిల్లా డీఎంహెచ్ఓ, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. స్వచ్ఛందంగా సమ్మె చేస్తుంటే విరమించకపోతే విధుల నుంచి తొలగిస్తామని బెదిరించడం సరికాదని అన్నారు. పరీక్షల్లో వెయిటేజ్ మార్కుల ఇవ్వబోమని బెదిరింపులు, ప్రభుత్వ పెద్దల మాటగా చెప్తున్నామని చెప్పడంతో వారు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ప్రజాస్వామ్య పద్దతిలో సమ్మె చేస్తూ శిబిరంలో అసహనం వ్యక్తం చేస్తున్న రెండో ఏఎన్ఎంలు, తమను క్రబద్ధీకరించేవరకు సమ్మె విరమించేది లేదని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ తెగేసి చెప్పారు.



## ప్రజలకు నాణ్యమైన మందులు అందించాలి

### - మెడికల్ షాపును ప్రారంభించిన పొంగులేటి

కొత్తగూడెం, ఆగష్టు 30 - ప్రభాతవార్త:



ప్రజలకు నాణ్యమైన మందులు అందించాలని, అందుబాటు ధరల్లో మందులు అందజేయాలని, ప్రజల మన్ననలు పొందాలని వ్యాపార రంగంలో మరింత వృద్ధి సాధించాలని కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ



చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, దంతెలబోర ఎస్సీ కాలనీ సర్పంచ్ గద్దల రమేష్ ఆధ్వర్యంలో కొత్తగూడెం లేపాక్షి రోడ్‌లో ఏర్పాటు చేసిన శ్రీసీతారామ జనరిక్ మందుల షాపును ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. 50 నుంచి 70 శాతం వరకు తక్కువ ధరలకు అందుబాటులో ఉంచడం, బీపీ, షుగర్, గుండెకు సంబంధించిన రోగులకు అదనపు భారం పడకుండా తక్కువ ధరలకు మందులు లభించడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్ నాగా సీతారాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊకంటి గోపాలరావు, ఆళ్ల మురళి, నూకల రంగారావు, కొమ్ము వెంకట రమణారావు, దివాకర్, గద్దల ప్రవీణ్‌కుమార్, శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

## వీకే7 మైన్‌ను సందర్శించిన రజాక్



కొత్తగూడెం, ఆగష్టు 30 - ప్రభాతవార్త:

సింగరేణి కొత్తగూడెం ఏరియా వీకే 7 మైన్‌ను టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ మైన్‌లోని వాటర్ పొజిషన్, పంపుల పొజిషన్, మ్యాన్ పవర్, ఉద్యోగులకు సంబంధించిన విషయాలపై మేనేజర్ జర్పుల శంకర్‌తో చర్చించారు. అనంతరం సబ్‌మెర్సిబుల్ పంపులకు సంబంధించిన సర్ఫేస్‌బోర్‌హోల్స్ గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్వే అధికారి ఓం ప్రకాష్, సేఫ్టీ ఆఫీసర్ అభిలాష్, పిట్ కార్యదర్శి శనిగరపు శంకర్, వల్లాల శంకర్, బాలేరు, కుంచె సత్యనారాయణ, నిమ్మల రాజేశ్వరరావు, భరత్, భాగం శ్రీనివాసులు పాల్గొన్నారు.

## క్రిమినల్ కాంపౌండ్ కేసులు, ఈ పెట్టి కేసులను పరిష్కరించుకోండి

కొత్తగూడెం లీగల్, ఆగష్టు 30 - ప్రభాతవార్త:



క్రిమినల్ కాంపౌండ్ కేసులు, ఈ పెట్టి కేసులను పరిష్కరించుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి అన్నారు. బుధవారం కొత్తగూడెం పోలీస్ అధికారులతో కోర్టులో సమీక్షించారు. వచ్చేనెల 2వ తేదీన శనివారం జిల్లా కోర్టులో ముందస్తు లోక్ అదాలత్‌ను నిర్వహించడం జరుగుతుందని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి అన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ పీవీడీ లక్ష్మీ, రావి విజయకుమార్, ఏపీపీ విశ్వశాంతి, సీఐలు, ఎస్సైలు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## రూ.4 వేల కోట్లను ప్రభుత్వం వెంటనే సింగరేణికి చెల్లించాలి

కొత్తగూడెం, ఆగష్టు 30 - ప్రభాతవార్త:



సింగరేణి వ్యాప్తంగా 23 నెల 11వ వేతన ఒప్పందం ఏరియల్స్ చెల్లించాలని, అలాగే లాభాల్లో వాటా చెల్లించాలని సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం బకాయిపడ్డ నాలుగు వేల కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సింగరేణి యాజమాన్యానికి చెల్లించాలని కోరుతూ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీ ఆధ్వర్యంలో కార్మికులందరికీ మైన్స్ డిపార్ట్‌మెంట్‌లలో నిరసన కార్యక్రమం చేశారు. అనంతరం ఎస్ఓటు డైరెక్టర్ (పా) వరప్రసాద్‌రావుకు మెమోరాండం అందించారు. సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జేబీసీసీఐ మెంబర్ మంద నరసింహారావు, రాష్ట్ర కోశాధికారి వెంకటేశ్వర్‌రావు, రాజారావులు ఉన్నారు.






## ప్రభుత్వ పాఠశాలలో రాఖీ సంబురాలు

లక్ష్మీదేవిపల్లి, ఆగష్టు 30 - ప్రభాతవార్త:



మండలంలోని శ్రీనగర్‌కాలనీ పంచాయతీలోని ఇందిరానగర్‌కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. తోటి విద్యార్థులకు విద్యార్థినులతో రాఖీలు కట్టించారు. పాఠశాలలోని ప్రత్యేక అవసరాల పిల్లలకు, ఒకటి నుంచి ఐదో తరగతుల్లోని విద్యార్థులకు రాఖీలు కట్టించి పండుగ విశిష్టను హెచ్ఎం జ్యోతిరాణి వివరించారు. రాఖీ కట్టిన వారికి విద్యార్థులు పెన్నులు, పెన్సిళ్లు కానుకగా అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ చాంద్‌పాషా, టీచర్లు శౌరి ఇన్నయ్య, పాజియా తబ్సుమ్, భవిత కేంద్రం టీచర్లు జానకీ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు మృతి



పాల్వంచ, ఆగష్టు 30 - ప్రభాతవార్త:

జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు రెడ్డిమళ్ల వెంకటేశ్వర్లు బుధవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. బీసీ కులస్తుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ అసువులు బాసిన వెంకటేశ్వర్లుకు జిల్లా నాయకులు, నివాళులు అర్పించారు.

## రెడ్డిమళ్ల మృతికి కొత్వాల సంతాపం

పాల్వంచ, ఆగష్టు 30 - ప్రభాతవార్త:



బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు రెడ్డిమళ్ల వెంకటేశ్వర్లు మంగళవారం రాత్రి పాత పాల్వంచలో గుండెపోటుతో అకాల మరణం చెందారు. బుధవారం పాత పాల్వంచలోని రెడ్డిమళ్ల స్వగృహంలో ఆయన భౌతిక కాయానికి డీసీఎంఎస్ వైస్ చైర్మన్ పూలమాల నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. దమ్మపేట జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వర్లు, కొత్వాల సత్యనారాయణ, బత్తుల మధుచంద్, నల్లమల వేణు, చారుగుండ్ల వెంకటేశ్వర్లు, బొందిల రాంబాబు, సమ్మయ్య గౌడ్, వజ్జల రాము ఉన్నారు.

## ట్రయాంగిల్ లవ్ స్టోరీ షార్ట్ ఫిలిం సీడీ ఆవిష్కరణ

కొత్తగూడెం లీగల్, ఆగష్టు 30 - ప్రభాతవార్త:



ట్రయాంగిల్ లవ్ స్టోరీ షార్ట్ ఫిలిం సీడీని బుధవారం దర్శకుడు, నటుడు, కొత్తగూడెం పట్టణం మధురబస్తీకి చెందిన బొమ్మ హరిప్రసాద్ ఆవిష్కరించారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను చదివిస్తారని వారి కష్టాన్ని వృధా చేయవద్దనే సందేశంతో రూపొందించాడు. అలాగే ప్రేమ పేరుతో మహిళలను వేధించవద్దని, ఫ్రెండ్‌షిప్‌కు విలువ నివ్వాలని చెప్పేదే ఈ ట్రయాంగిల్ లవ్ స్టోరీ కథ అని అన్నారు. ఈ కార్యక్రమంలో నటులు వెంగళ కనకయ్య, వలస సత్యప్రసాద్, మురళీకృష్ణలు ఉన్నారు.

# ఓటరు జాబితా ప్యూరిఫికేషన్‌కు వచ్చే నెల 2,3 తేదీల్లో ప్రత్యేక క్యాంపులు

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల**



**కొత్తగూడెం, ఆగష్టు 30 - ప్రభాతవార్త:** ఓటరు జాబితా ప్యూరిఫికేషన్‌కు వచ్చే నెల 2,3 తేదీల్లో అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. బుధవారం ఐడీవోసీ మినీ సమావేశ మందిరంలో బూత్ ఏజెంట్ల నియామకం, సెప్టెంబర్ 2,3 తేదీల్లో నిర్వహించనున్న ప్రత్యేక క్యాంపులు, ముసాయిదా ఓటరు జాబితాపై అభ్యంతరాలు, మరణించిన, చిరునామా మారిన ఓటర్లు, డూప్లికేట్ ఓటర్ల తొలగింపు తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పోలింగ్ ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతీ బుధవారం జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంతో పాటు అన్ని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సెప్టెంబర్ 2,3 తేదీల్లో నిర్వహించనున్న ప్రత్యేక క్యాంపుల్లో జిల్లాలోని 1095 పోలింగ్ కేంద్రాల్లో ఓటరు జాబితా అందుబాటులో ఉంచడం జరుగుతుందని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతను ఓటరుగా నమోదు చేసేందుకు కళాశాలలపై ప్రత్యేక ఫోకస్ పెట్టినట్లు చెప్పారు. జిల్లాలో ఫారం 6,7, 8కు సంబంధించి 25,361 ఫారాలు పెండింగ్ ఉన్నాయని, విచారణ పూర్తి చేస్తామన్నారు. ఈ నెల 26, 27 తేదీల్లో నిర్వహించిన ప్రత్యేక క్యాంపుల్లో నూతన ఓటర్ల నమోదుకు ఫారం 6 ద్వారా 4041, తొలగింపునకు 557, మారునపలు చేర్పులకు 1820 దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. ప్రతీ పోలింగ్ కేంద్రం వారీగా మరణించిన, డూప్లికేట్ అలాగే మారిన ఓటర్ల జాబితా తీసుకోవాలని ఎన్నికల విభాగం తహసీల్దార్‌కు సూచించారు. ఈ సమావేశంలో ఎలక్షన్ విభాగం తహసీల్దార్ ప్రసాద్, నాయబ్ తహసీల్దార్ రంగాప్రసాద్, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



## ఓటర్లు సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలి

**- ఓటరుహెల్ప్‌లైన్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి**

**- పినపాక ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్**

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 30 :** ఓటర్లు ఏమైనా సందేహాలుంటే నివృత్తిచేసుకోవాలని పినపాక నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు తహశీల్దార్ కార్యాలయంలో అన్నిరాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 21న పబ్లికేషన్ అయిన డ్రాఫ్ట్ ఓటరులిస్టుపై అభ్యంతరాలు, వినతులు ఉన్నట్లయితే దరఖాస్తు చేసుకోవాలన్నారు. వచ్చేనెల 2, 3వ తేదీలలో ప్రత్యేక ఓటరునమోదు కార్యక్రమం ద్వారా లేదా ఓటరుహెల్ప్‌లైన్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఈవీఎం, వీవీప్యాట్ ద్వారా ఎలా ఓటు వేయాలో అన్ని రాజకీయపార్టీల ప్రతినిధులకు వివరంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాఘవరెడ్డి, ఆర్ఐలు శ్రీనివాసరావు, లీలావతి, సీనియర్ అసిస్టెంట్ ముత్తయ్య, పలు రాజకీయపార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ నెలాఖరు వరకు అన్ని హంగులతో 108 ఇళ్లు అందజేయాలి



**- అధికారులను ఆదేశించిన కలెక్టర్ ప్రియాంక ఆల**

**కొత్తగూడెం, ఆగష్టు 30 - ప్రభాతవార్త:** సెప్టెంబర్ నెలాఖరు వరకు అన్ని హంగులతో 108 డబుల్‌బెడ్‌రూం ఇళ్లను అందజేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని పాత కొత్తగూడెంలో నిర్మిసునతన్న రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఈ ప్రాంతంలో 828 ఇళ్లు నిర్మిస్తున్నామని, వీటిలో 108 ఇళ్లు వచ్చే నెలాఖరు వరకు అన్ని హంగులలోత మున్సిపాలిటీకి అప్పగించాలని చెప్పారు. అంతర్గత రహదారులు వెంబడి ఉన్న పిచ్చి మొక్కలు పరిశుభ్రం చేపించాలని అన్నారు. ఇళ్ల నుంచి వచ్చే మురుగునీరు వెళ్లేందుకు వీలుగా సైడ్ కాలువలు నిర్మించాలని అన్నారు. మంచినీటి పైపులైన్లు ఏర్పాటులో ఎలాంటి లీకేజీలు ఉండకుండా చూడాలని అన్నారు. ఇసుక కొరతను తీర్చేందుకు మైనింగ్, టీఎస్ఎండీసీ అధికారులను సంప్రదించాలని చెప్పారు. ఫ్లైయాస్ ప్రయార్టీ మీద సరఫరా





చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ రఘు, కొత్తగూడెం ఆర్డీవో శిరీష, తహసీల్దార్ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## సమస్యలు పరిష్కరించాలి

**- ప్రభుత్వవిప్ రేగా, ఏటీడీఏ పీవో ప్రతీక్‌జైన్‌కు సెకండ్ ఏఎన్ఎంల వినతి**

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 30 :** సెకండ్ ఏఎన్ఎంలను వెంటనే పర్మినెంటు చేయాలని, ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌ను వెంటనే రద్దుచేయాలని కోరుతూ సెకండ్ ఏఎన్ఎంలు బుధవారం మణుగూరు మండల కేంద్రంలో ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్‌లకు వినతిపత్రాలు అందజేశారు. తమసమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ, సీపీఐ నాయకులు ఆర్.లక్ష్మీనారాయణ, మున్నా లక్ష్మీకుమారి, జంగం మోహన్‌రావు, దుర్గ్యాల సుధాకర్, సోందె కుటుంబరావు, సెకండ్ ఏఎన్ఎంలు ఇందిర, పుష్పలత, సుమలత, సుజాత, రాధ, సంధ్య, పార్వతి, శాంతికుమారి, ఈశ్వరరాణి తదితరులు పాల్గొన్నారు.

## అరెస్టులతో ప్రజా చైతన్యాన్ని అడ్డుకోలేరు

**- బీఎస్పీ నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామికం**

**- బీఎస్పీ జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్**

**కొత్తగూడెం టౌన్, ఆగష్టు 30 - ప్రభాతవార్త:**



అరెస్టులతో ప్రజా చైతన్యాన్ని అడ్డుకోలేరని బీఎస్పీ జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్‌రావు అన్నారు. హలో బహుజన ... ఛలో సూర్యాపేట కార్యక్రమానికి జిల్లా నుంచి బయల్దేరిన బీఎస్పీ కార్యకర్తలను బుధవారం ఎక్కడికక్కడ అరెస్టు చేయడం దారుణమని అన్నారు. గత అనేక సంవత్సరాలుగా బీఆర్ఎస్‌లో పనిచేస్తున్న బీసీ బిడ్డ వడ్డే జానయ్య యాదవ్ సూర్యాపేట నియోజకవర్గం నుంచి అసెంబ్లీ సీటు కోసం ప్రయత్నించడం పాపమైందన్నారు. అసెంబ్లీ సీటును కాంక్షిస్తున్నాడని ఒకే ఒక్క కారణంతో అతనిపై 70 కేసులు నమోదు చేయడమే కాకుండా పీడీ యాక్టు పెట్టేందుకు సైతం పోలీసులను ఉసిగొలుపుతున్నారని ఆరోపించారు. కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు సాయి, శనిగరపు నిరంజన్ కుమార్, మాలోత్ వీరు నాయక్, అల్లకొండ శరత్, హరికృష్ణ, సందీప్, గుండేటి ఆదినారాయణలు అరెస్టు అయిన వారిలో ఉన్నారు.

## ముగిసిన 73వ బ్యాచ్ సెక్యూరిటీ గార్డుల పునఃశ్చరణ శిక్షణా తరగతులు

**కొత్తగూడెం, ఆగష్టు 30 - ప్రభాతవార్త:**



సింగరేణి ఎస్అండ్‌పీసీ ట్రెనింగ్ సెంటర్ కార్పొరేట్‌లో 73వ బ్యాచ్ సెక్యూరిటీ గార్డుల పునఃశ్చరణ శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమానికి చీఫ్ సెక్యూరిటీ అధికారి శశిధర్‌రాజు పాల్గొన్నారు. శిక్షణ అనేది ప్రతీ సెక్యూరిటీ సిబ్బంది మెరుగైన వృత్తి నైపుణ్యంతో విధులు నిర్వహించేందుకు అవసరమని, తమ విధి నిర్వహణలో ట్రెనింగ్‌లో నేర్చుకున్న అంశాలను పాటిస్తూ మంచి క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ సింగరేణి సంస్థకు మంచిపేరు తీసుకొస్తూ మీరందరూ మంచిపేరు తెచ్చుకోవాలని అన్నారు. ఆధునిక విజ్ఞానాన్ని పుణికి పుచ్చుకొని అన్ని డిపార్ట్‌మెంట్లు, గనులపైన ఆక్సెస్ కంట్రోల్ కఠినంగా నిర్వహిస్తూ సింగరేణి ఆస్తులను స్థలాలను కాపాడాలని ఆదేశించారు. ఎస్‌వోటు జీఎం సెక్యూరిటీ వేణుమాధవ్ మాట్లాడుతూ... సెక్యూరిటీ సిబ్బంది మెరుగైన వృత్తి నైపుణ్యంతో విధులను నిర్వహించేందుకు గాను 2006లో కొత్తగూడెం ప్రధాన కేంద్రంగా ఎస్‌పీసీ ట్రెనింగ్ సెంటర్ నిర్వహించడం జరుగుతుందని, ట్రెనింగ్ ఫలాలను ప్రతీ సెక్యూరిటీ సిబ్బంది పొందాలని అన్నారు. ట్రెనింగ్ అధికారి జాకీర్ హుస్సేన్ కోర్సు నివేదిక సమర్పించారు. ఉత్తమ ట్రెనీలుగా ఎంపిక కాబడిన సతీష్, ఐ.శ్రీనివాస్‌లకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా జ్యోతి అనాథ శరణాలయానికి నిత్యావసరాలు అందజేశారు.

# ఆకు రౌడీయిజాన్ని చూసి పువ్వాడ అజయ్ భయపడరు

**-పువ్వాడ అజయ్‌ను వ్యక్తిగత దూషణ చేస్తే ఎదుగుతారు అని భ్రమలు మానండి**

**-సమస్యలపై పోరాడే అవకాశమే లేకుండా మా ప్రభుత్వం అభివృద్ధిలో ముందుంది**

**-కాంగ్రెస్ ప్రజాప్రతిధులపై, కార్యకర్తలపై భగ్గుమన్న బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు**




ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: ఖమ్మం నగరం వీడీఓస్ కాలని క్యాంపు కార్యాలయంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ వైఖరిని ఎండగట్టారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళీ మాట్లాడుతూ.. 54వ డివిజన్ కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేందర్ రోడ్ విషయంలో చేస్తున్న ఆరోపణలు సరైనవి కావని, వాళ్లు చేసే ధర్నా హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎవరైనా రోడ్ వేయడం లేదని ధర్నా చేస్తారని, కానీ వేసే రోడ్డుపై బైఠాయించి రోడ్ నిర్మాణంను ఆపివేశారని, ఇదేం దౌర్భాగ్యం అన్నారు. వాళ్లు ధర్నా చేయడం, దానికి మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి మద్దతు ఇవ్వడం ఎంతో వింతగా ఉందన్నారు. మిడి మిడి జ్ఞానంతో మాట్లాడటం సరికాదని, 2 టౌన్ సీఐ మాత్రమే ఉండాలని లేదని, ఇది కమిషనరేట్ ఏ టౌన్ సీఐ ఎక్కడైనా శాంతి భద్రతలు సంరక్షించవచ్చు అన్నారు. ఆ మాత్రం విషయ పరిజ్ఞానం లేకుండా మీరు రాజకీయ పార్టీలో ఎలా కొనసాగుతున్నారో అర్థం కాలేదన్నారు. ధర్నాలు చేయడం, పోలీసులు వాళ్లు అడ్డుకోవడం సహజమని, దాన్ని రాజకీయం చేసి లబ్ధిపొందాలని సునకానందం పొందడం విచారకరం అన్నారు. మహిళా ప్రజాప్రతినిధులు కొంచెం పద్ధతిగా వ్యవహరించాలని, పోలీస్ వారిని గిచ్చడం, కొరకడం లాంటివి చేయడం ప్రజాప్రతినిధుల లక్షణం కాదన్నారు. మీ లాంటి వారు మా పార్టీలో చేరేందుకు వస్తే మా పార్టీ గేట్ కూడా తాకనివ్వం ఆ అర్హత కూడా మీకు లేదని అన్నారు. కాంగ్రెస్ నాయకులు ఇదే తరహాలో వ్యవహరిస్తే రానున్న రోజుల్లో జనాదరణ పూర్తిగా కోల్పోతారని హితవు పలికారు. పువ్వాడ అజయ్‌ను వ్యక్తిగత దూషణ చేస్తే ఎదుగుతారు అని భ్రమలు మానండని, సమస్యలపై పోరాడే అవకాశమే లేకుండా మా ప్రభుత్వం అభివృద్ధిలో ముందుందన్నారు. మీ లాంటి ఆకు రౌడీయిజం చూసి పువ్వాడ అజయ్ భయపడరని, మీరెక్కడ నుండి వచ్చారో అక్కడికి తరుముతాం జాగ్రత్త అని హెచ్చరించారు. సమీకృత మార్కెట్ సుమారు రూ.8 కోట్లతో పెద్ద మార్కెట్ నిర్మించారని, ఆ మార్కెట్ గురించి కేటీఆర్ అసెంబ్లీలో ప్రస్తావించారని, అవసరం లేని చోట కాంగ్రెస్ కార్పొరేటరన మిక్కిలినేని మంజుల నరేందర్‌లు రాద్ధాంతం చేస్తున్నారు. మహిళా ప్రజాప్రతినిధి అయి ఉండి కార్పొరేటర్ కార్యాలయం గేట్ ఎక్కావ్ పిచ్చి పట్టినదానిలా కేకలు వేస్తున్నావ్, నువు అస్సలు మహిళవేనా అని ప్రశ్నించారు. ఆ మాట మాట్లాడటానికి మాకే అసహ్యంగా ఉందని, కొంచం సిగ్గు పడు అని విమర్శించారు. కాంగ్రెస్ కార్పొరేటర్ భర్త మిక్కిలినేని నరేందర్‌ను విజయవాడలో నగర బహిష్కరణ చేస్తే ఇక్కడు వచ్చారని, ఖమ్మంలో కూడా ఆయన అదే తరహాలో వ్యవహరిస్తున్నారని, ప్రజలు మిమ్మలని చిత్కరించిన ఇంకా సిగ్గులేకుండా కపట ఆందోళనలతో ప్రజలను ఇబ్బంది పెట్టడం సరికాదని అన్నారు.




## దూప దీప నైవేద్యం కింద ఇచ్చే మొత్తం పెంపుపై మంత్రి పువ్వాడ హర్షం



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయంలో ధూపదీప నైవేద్యం కింద నెలకు ఇచ్చే మొత్తం 6వేల నుంచి రూ.10వేలకు పెంచుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఆలయానికి రూ.2వేల నుండి రూ.4వేలకు, అర్చకులకు గౌరవ వేతనం రూ.2,500 నుండి రూ.6వేలకు పెంచుతూ నిర్ణయంను స్వాగతిస్తున్నామని వివరించారు. విప్రహిత బ్రాహ్మణ సంక్షేమ భవనం ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు దాన్ని అమలు చేశారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి హామీకి అనుగుణంగా దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. అర్చకులు దీర్ఘకాలిక సమస్యను ఆచరణలోకి తేవడంతో రాష్ట్ర వ్యాప్తంగా అర్చకులు హర్షం వ్యక్తం చేస్తున్నారని, వారందరి తరుపున రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ముఖ్యమంత్రి కేసీఆర్‌కి కృతజ్ఞతలు తెలిపారు.



## క్రికెట్ కోచ్ మతిన్‌కు ఘన సన్మానం

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: ప్రపంచ క్రీడా దినోత్సవం సందర్భంగా ఎండి మతిన్‌ను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ వి.పి.గౌతం, క్రీడల శాఖ అధికారి చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. మొహమ్మద్ మతిన్ 1992 నుంచి రజీవ్ ట్రోఫీ ప్రారంభం నుంచి ఖమ్మంలో క్రికెట్ క్రీడాభివృద్ధి కోసం తన కృషిని ప్రారంభించి నేటికి అదే స్ఫూర్తితో పని చేస్తున్నందుకు అభినందించారు. ప్రతి సంవత్సరం క్రీడా దినోత్సవం సందర్భంగా ఒకరిని సన్మానించడం ఆనవాయితీ కాగా, ఈ సంవత్సరం మతిన్‌ను సన్మానించి అభినందనలు తెలిపారు. మతిన్ ఆధ్వర్యంలో క్రికెట్ రంగంలో అతిరథ మహారథులు మొహమ్మద్ అజారుద్దీన్, మిథాలీరాజ్, వెంకటపతిరాజు, నేయల్ డేవిడ్ తదితరగొప్ప క్రీడాకారులను ఖమ్మం రప్పించి వారి ద్వారా ఈ ప్రాంతంలో క్రీడాకారుల్లో స్ఫూర్తి నింపే కార్యక్రమాలను ఆయన నిర్వహించారు. జిల్లా మెన్ క్రికెట్ కోచ్‌గా పని చేసిన మతిన్ అనేకమంది బాలబాలికలకు శిక్షణనిచ్చి వివిధ స్థాయిల్లో క్రీడాకారులుగా వారు రాణించే విధంగా ఆయన తోడ్పాటు అందించారు. ఖమ్మంలో టి20 ఉమెన్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. సర్దార్ పటేల్ స్టేడియంలో అప్పట్లో క్రీడ సమస్త ఛైర్మన్గా ఉన్న రంగారెడ్డి, అనాటి జిల్లా కలెక్టర్ అరవింద్ కుమార్ చేతుల మీదుగా నెట్ ప్రాక్టీస్‌ను ప్రారంభించారు. ఆనాలి నుంచి క్రికెట్ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేశారు. సుదీర్ఘకాలంగా ఖమ్మం జిల్లా ప్రాంత క్రీడాభివృద్ధికి తన వంతు కృషిని అందిస్తూ ఇప్పటికి అదే స్ఫూర్తితో పని చేస్తున్న మతిన్ను పలువురు క్రీడాభిమానులు అభినందిస్తున్నారు.

# తలసేమియా రహిత సమాజం కోసం పోలీస్ యంత్రాంగం కృషి చేస్తుంది



**-సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ చిన్నారులకు అందిస్తున్న సేవలు అభినందనీయం**

**-సంకల్ప సంస్థ 13వ వార్షికోత్సవంలో ఏఆర్ అడిషనల్ ఎస్పి ఈ.విజయబాబు**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: తలసేమియా రహిత సమాజం నిర్మించేందుకు పోలీసు శాఖ కృషి చేస్తుందని, చిన్నారులకు సేవ చేయాలనే సంకల్పమే విజయానికి తొలిమెట్టని ఏఆర్ అడిషనల్ ఎస్పి(భద్రాద్రికొత్తగూడెం) ఈ.విజయబాబు పేర్కొన్నారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ 13వ వార్షికోత్సవ కార్యక్రమం బుధవారం నగరంలోని రితన్య ఆసుపత్రిలో గల తలసేమియా డే కేర్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డే కేర్ సెంటర్‌లో చిన్నారులు కోసం ఏర్పాటు చేసిన ప్లే జోన్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ.. సామాజిక దృక్పథంలో అందించే ప్రతి రక్తపుబొట్టు జన్యుపరమైన లోపంతో బాధపడుతున్న వ్యాధిగ్రస్తుల జీవితాన్ని నిలబెడుతుందన్నారు. ఇలాంటి స్వచ్ఛంద సంస్థల ద్వారా ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాధితులకు రక్తం ఇచ్చి ప్రాణం కాపాడమంటే అంతకన్న పరోపకారం ఏముంటుందన్నారు. రక్తహీనతతో బాధపడుతున్న తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని యువతకు పిలుపునిచ్చారు. వ్యాధి రహిత సమాజంగా తీర్చిదిద్దేందుకు తమ పోలీస్ శాఖ అవసరమైన సహాయ సహకారం అందించేందుకు ముందుంటుందని అన్నారు. బిలీప్ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ రమాజ్యోతి మాట్లాడుతూ.. తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసేలా యువతను ప్రోత్సహించాలని అన్నారు. చిన్నారుల కోసం తాము ప్రత్యేకంగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సంస్థ 13 వార్షికోత్సవం పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్‌ఏసీపీఎన్ నర్సయ్య, హోం గార్డ్ ఆర్ఐ సురేష్, వైద్యులు బి.రమేష్‌బాబు, డి.నారాయణ మూర్తి, అనురాధ, సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకురాలు పి.అనిత, ఉపాధ్యక్షులు పావని, కోశాధికారి పి.రవించదర్, ఉదయ్‌భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## టీచర్ పోస్టులు భర్తీ చేయాలంటే లాఠీలతో కొడతారా

**-అసెంబ్లీలో ఇచ్చిన హామీ కూడా నిలబెట్టుకోరా?**

**-పీడీఎస్‌యు పీవైఎల్ ఖమ్మం జిల్లా కార్యదర్శులు వెంకటేష్, రాకేష్**




ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: భావితరాలకు పాఠాలు చెప్పే టీచర్ అభ్యర్థులపై కేసీఆర్ ప్రభుత్వం లాఠీచార్జ్ చేయడాన్ని ఖండిస్తూ పడిఎస్‌యూ పీవైఎల్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయం నుండి మయూరి సెంటర్ వరకు పెద్ద ఎత్తున నినాదాలతో ర్యాలీ, ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ పీవైఎల్ ఖమ్మం జిల్లా కార్యదర్శులు వెంకటేష్, రాకేష్‌లు పాల్గొని, మాట్లాడుతూ.. అసెంబ్లీలో కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం 13,086 టీచర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తే లాఠీలతో కొడతారా అని వారు ప్రశ్నించారు. అసెంబ్లీలో ఇచ్చిన హామీ కూడా నెలబెట్టుకోరా? అని వారిని నిలదీశారు. కొలువుల కోసం తెలంగాణ తెచ్చుకున్న నిరుద్యోగులను కొట్టే హక్కు కేసీఆర్‌కి ఎక్కడదని, ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా నిరుద్యోగుల రక్తాన్ని కండ్ల చూస్తారా అని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగులపై లాఠీ చార్జ్ కారణమైనటువంటి పోలీసులపై చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ ప్రకారం కాళీగా ఉన్న 13,500 డిఎస్సీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీడీఎస్‌యు పీవైఎల్) ఆధ్వర్యంలో నిరుద్యోగులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ నాయకులు కరుణ్, శ్రీకాంత్, లాల్ పాషా సాజిత్, నిరుద్యోగులు సతీష్, నారాయణ, రత్నాకర్, ఉష, అనూష, సంధ్య తదితరులు పాల్గొన్నారు.




## రేగావిష్ణు ట్రస్ట్ ఆధ్వర్యంలో గొడుగుల పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 30 :*



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు చేతులమీదుగా రేగావిష్ణు మెమోరియట్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం చిరువాన్యపారులకు గొడుగులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వవిప్‌ను కలిసిన మాలమహానాడు నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 30 :*



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును బుధవారం జిల్లా మాలమహానాడు ఆధ్వర్యంలో నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల సీఎం కేసీఆర్ పినపాక నియోజకవర్గ బీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా రేగా కాంతారావును ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండెల్ మనీబ్యాంకును ప్రారంభించిన ప్రభుత్వవిప్ రేగా కాంతారావు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 30 :*

మణుగూరు మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఇండెల్ మనీబ్యాంకును బుధవారం ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్‌లో 50కుటుంబాల చేరిక

**- గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి**

**ఆహ్వానించిన ప్రభుత్వవిప్ రేగా**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 30 :*



మణుగూరు మండలం పగిడేరు గ్రామపంచాయతీ పరిధిలోని పలు గ్రామాల ఇతరపార్టీలకు చెందిన సుమారు 50కుటుంబాలు బీఆర్ఎస్‌పార్టీలో బుధవారం చేరగా.. ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలోమణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, కార్యదర్శి బొలిశెట్టి నవీన్, బీఆర్ఎస్‌పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సలెంట్‌లో రాఖీ సంబరాలు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 30 :*



మణుగూరు పట్టణంలోని ఎక్స్‌లెంట్ హైస్కూలు నందు బుధవారం ముందస్తు రాఖీ సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థ చైర్మన్ యూసఫ్‌షరీఫ్, కరస్పాండెంట్ ఎండీ.ఖాదర్, డైరెక్టర్ యాకూబ్ షరీఫ్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలతో ఆర్థికాభివృద్ధి సాధించాలి



*చింతకాని ప్రభాతవార్త :*

ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో ఆర్థికాభివృద్ధి సాధించాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇనుకుళ్ళ బ్రహ్మారెడ్డి అన్నారు. పందిళ్ళపల్లి గ్రామంలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న గొర్రెల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుల వృత్తులను ప్రోత్సాహిస్తుందని తెలిపారు. అన్ని వర్గాల అభివృద్దే బీఆర్ఎస్ ఎజెండా అని అన్నారు. ప్రతి ఒక్కరూ బిఆర్ఎస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ అలవాల వెంకటనర్సయ్య, రేఖం వెంకటేశ్వర్లు, అచ్చయ్య,నాగేశ్వర్‌రావు,యాదవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## డోర్నకల్‌లో కాషాయ జెండా ఎగురవేస్తాం : బిజేపి

*నర్సింహులపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త*



డోర్నకల్‌లో కాషాయ జెండా ఎగురవేయడం ఖాయమని బిజేపి జిల్లా అధ్యక్షులు వద్దిరాజు రామచందర్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని జయపురం శివారు బక్కతండాకు చెందిన సుమారు 15మంది బిఅర్ఎస్ కార్యకర్తలు బిజేపిలో చేరడంతో వారికి పార్టీకండువా కప్పి ఆహ్వానించారు.అనంతరం మాట్లాడుతూ...డోర్నకల్ నియోజక వర్గంలో బిజేపి బలోపేతానికి బానోతు ప్రబాస్ నాయక్ ఎంతో కృషిచేస్తున్నారని కొనియాడారు.ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో భారతదేశం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. రాష్ట్ర గిరిజన మోర్చ కార్యవర్గ సభ్యులు ప్రబాస్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి మైదం సురేష్,నాయకులు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కెవిపిఎస్ నాయకులు పుష్పగుచ్ఛం అందచేత

*నర్సింహులపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త*



మండలానికి నూతన ఎంపిడిఓగా భారతి బుధవారం బాద్యతలు చేపట్టిన సందర్భంగా కెవిపిఎస్ మండల అధ్యక్ష,కార్యదర్శులు కురంది సురేష్,మందుల యాకుబ్‌లు పుష్పగుచ్ఛాన్ని అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మండలంలో నెలకొన్న పలు సమస్యలను ఎంపిడిఓ దృష్టికి తీసుకెళ్ళినట్లు తెలిపారు.

## ఇసుక తరలిస్తే కేసులు నమోదు

*నర్సింహులపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త*

ఏలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కేసులు నమోదు చేస్తామని స్థానిక ఎస్సై సతీష్ హెచ్చరించారు. బుధవారం మండలంలోని ఆకేరువాగు పరిసరాలైన జయపురం,రామన్నగూడెం,కౌంసల్యదేవిపల్లి గ్రామాల్లోని ఆకేరువాగు దగ్గర ఇసుకను అక్రమంగా తరలించకుండా జేసిబి సహాయంతో కందకాన్ని తీసి రహాదారిని మూసివేశారు.

## జర్నలిస్టులపై దాడిచేయడం హేయమైన చర్య

*నర్సింహులపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త*

ప్రభుత్వానికి ప్రజలకు వారదులుగా ఉండి ప్రజా సమస్యల పరిష్కారంలో కీలకభూమిక పోషించే జర్నలిస్టులపై దాడులు చేయడం హేయమైన చర్య అని తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రెస్‌క్లబ్ మండల అధ్యక్షులు కొండబత్తిని రవికుమార్ అన్నారు.ఈ సందర్భంగా చిన్నగూడురు మండలానికి చెందిన జర్నలిస్టు అనీల్‌పై దాడికి పాల్పడిన వారిపై తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.జర్నలిస్టుపై దాడికి నిరసనగా మండల జర్నలిస్టుల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసినట్లు తెలిపారు. ప్రెస్‌క్లబ్ ఉపాద్యక్షులు మధు, కొమిరె యాకస్వామి,చిలమిల్ల గణేష్,నిమ్మల నరేష్,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి చేరికలు

*పెద్దవంగర, ఆగస్టు 30, ప్రభాతవార్త*

మండలంలోని పోచంపల్లి గ్రామం నుండి మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీరాజేందర్‌రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బానోత్ భాస్కర్, కనుకుంట్ల వెంకన్న, సుదగాని నర్సయ్య, అశోక్, కార్తీక్, శ్రీకాంత్, రాంపల్లి హరీష్, బూడిత మల్లేష్, బానోత్ శ్రీకాంత్‌లు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకురాలు ఝాన్సీరెడ్డి చేస్తున్న సేవలను చూసి పార్టీలో చేరామన్నారు.

## అన్నదమ్ముల అనుబంధానికి ప్రతీక రాఖీ

### -వర్సటైల్ పాఠశాలలో ఘనంగా రాఖీ వేడుకలు



*మహబూబాబాద్ రూరల్, ఆగస్టు30, ప్రభాతవార్త*

రాఖీ వేడుకలను పట్టణంలోని వర్సటైల్ పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఖలీద్‌పాషా మాట్లాడుతూ.. అన్నదమ్ముల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ అని అన్నారు. కులమతాలకు అతీతంగా రాఖీ పండుగను జరుపుకోవడం విశేషం అని ఆయన అభివర్ణించారు. అనంతరం విద్యార్థినివిద్యార్థులతో రాఖీలు కట్టించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుమన్, శంకర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నివర్గాల సంక్షేమమే కెసిఆర్ ధ్యేయం



*గార్ల, ఆగష్టు30 ప్రభాతవార్త:*

రాష్ట్రంలో ప్రతిఇంటికీ అభివృద్ధి ఫలాలు అందాలని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కెసిఆర్ ప్రభుత్వం నిష్టగా పనిచేస్తుందని శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియానాయక్ అన్నారు. బుధవారం రైతువేదికలో ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్, బిసిరుణాలు, సిఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులను ఎంపిపి మూడ్ శివాజీచౌహన్, గంగావత్ లక్ష్మణ్‌నాయక్ కలిసి పంపిణీ చేశారు. అన్ని మండలాలలో ప్రత్యేకంగా ఇంటింటికి పాదయాత్ర చేసి సమస్యలను తెలుసుకొని సమస్యల పరిష్కారదిశగా కృషి చేయడం జరిగిందన్నారు. అన్ని గ్రామాలలో మట్టిరోడ్లు లేని విధంగా సిసిరోడ్లు, బీటిరోడ్లు ఏర్పాటు, వాటర్‌ట్యాంకుల నిర్మాణం చేసి నీటి సమస్య లేకుండా పరిష్కారం చేయడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వానికి అత్యధిక మెజార్టీతో ఓట్లు వేయడం, మళ్ళీ కెసిఆర్ ప్రభుత్వం రావడం ఖాయమన్నారు. రానున్న రోజులలో రాంపురం సమీపంలోని పాఖాల యేటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మించుకోవడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హమీఇచ్చారు. ఈకార్యక్రమంలో మేజర్ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, ఎంపిటిసి శీలంశెట్టి రమేష్, వైస్ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్, మండల కోఆప్షన్ సభ్యులు ఖదీర్‌బాబా, సర్పంచులు భూక్య మోతిలాల్, సక్రు, రత్నావత్ శంకర్, బాణోత్ శ్రీను, నూనావత్ జ్యోతి, వట్టం జానకీరాణి, భూక్య బుజ్జి, భూక్య రాంబాయి, మాళోత్ జ్యోతి, గంగావత్ రుక్మిణి, గుగులోత్ తారాబాయి,పార్టి ప్రధానకార్యదర్శి లింగాల ఉమేష్, పానుగంటి రాధాకృష్ణ, గాజుల గణేష్, రెడ్డిమల్ల ఉమేష్, వల్లపుదాసు వెంకటేశ్వర్లు, అలువాల శ్రీనివాస్, షఫి, మందనపు బాస్కర్, కోటుత్తరయ్య, రావూజీనాయక్, తహశీల్దార్ స్వాతిబిందు, ఎంపిడిఓ రవీందర్, మండల అధికారులు, తదితరులున్నారు.

## పార్టీలకు అతీతంగా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలి

*గార్ల, ఆగష్టు30 ప్రభాతవార్త:*

అన్నివర్గాల ప్రజల అభివృద్ధియే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టి దళితబంధు, బిసిబంధు, గృహలక్ష్మీ వంటి సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా, ఎటువంటి పైరవీలు, లేకుండా అర్హులైన లబ్ధిదారులకు నిక్కరుసుగా సంక్షేమ ఫలాలు అందించాలని సిపిఎం జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, న్యూడెమాక్రసి మండల కార్యదర్శి సక్రు డిమాండ్ చేశారు. అర్హులు ఎంపిక చేయాలని బుధవారం శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియానాయక్ వినతి పత్రం అందించారు. ముఖ్యమంత్రి ప్రకటించిన ప్రకారమే నిరుపేదలకు గృహలక్ష్మీ పథకం ద్వారా మూడు లక్షలు, బిసిరుణాలు, దళితబంధు పథకాలు అమలు చేయాలని, లబ్ధిదారుల ఎంపికలో అధికార పార్టి జోక్యాన్ని తగ్గించాలని కోరారు. అధికార పార్టి జోక్యంతో అర్హులైన నిరుపేదలకు అందాల్సిన అభివృద్ధి ఫలాలు దక్కకుండా అనర్హులకు అందడంతో నిరుపేదలు అసంతృప్తికి లోనవుతు ఆందోళన చెందుతున్నారని సూచించారు. గ్రామ పంచాయితీలలో గ్రామసభ నిర్వహించి అందరిసమక్షంలోనే లబ్ధిదారుల ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు.

## ఎస్.జి.ఎఫ్ క్రీడలను విజయవంతం చేయాలి



*మహబూబాబాద్ రూరల్, ఆగస్టు30, ప్రభాతవార్త*

ఎస్.జి.ఎఫ్ జోనల్ క్రీడల్లో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జోనల్ సెక్రటరీ మోహన్‌నాయక్ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని రెడ్యాల ఆశ్రమ పాఠశాలలో పాఠశాల హెచ్.ఎం కె.వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. 67వ ఎస్‌జిఎఫ్ జోనల్‌స్థాయి క్రీడలు రెడ్యాల ఆశ్రమ పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ అంశాల్లో జరిగే క్రీడాల్లో అండర్ 14,అండర్ 16విభాగాల్లో 12జట్లు బాలబాలికలు రెండురోజుల పాటు క్రీడల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఎస్‌జిఎఫ్ జోనల్‌సెక్రటరీగా తనను ఎన్నుకున్నందున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చాంప్లనాయక్, శ్రీనివాస్, వెంకన్న, రాజునాయక్, శ్రీను, కాంతారావు, సంజీవరావు, ప్రభాకర్, వెంకటేశ్వర్లు, రామ్మూర్తి, వ్యాయామ ఉపాధ్యాయులు అరుణ, కవిత, పద్మ, సునిత, స్వప్న, శంకర్, ఇస్మాయిల్, ప్రవీణ్, సింధువర్మ తదితరులు పాల్గొన్నారు.

## మాతృభాష ద్వారానే సామర్థ్యాలు సాధ్యం



*మహబూబాబాద్ రూరల్, ఆగస్టు30, ప్రభాతవార్త*

మాతృభాష ద్వారానే సామర్థ్యాలు సాధించవచ్చని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. మహబూబాబాద్‌లోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో జరుగుతున్న ఉన్నతి శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉన్నతి శిక్షణ ద్వారా ఉపాధ్యాయులందరు కూడా తమ యొక్క పాఠశాలలో విద్యార్థులు చదవడం, రాయడం అనేటువంటి అభ్యసన సామర్థ్యాలను సాధించే విధంగా కృషిచేయాలన్నారు. మాతృభాషను విద్యార్థులకు బోధించడం ద్వారా విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకశక్తిని అదేవిధంగా వారిలో ఉన్న అనేక నైపుణ్యాలను వెలికితీయడానికి తెలుగు ఉపాధ్యాయులందరు కృషిచేయాలన్నారు. విద్యార్థుల యొక్క అభ్యసన ఫలితాలపై ప్రతి ఒక్కరు దృష్టిపెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం మురళి, ఎసిజిఈ రాములు, సుధాకర్, సదయ్య, ఆగుర్తి సురేష్, ప్రసాద్, హరీష్, ప్రవీణ్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మానుకోట వనజీవికి ఘనసన్మానం



*మహబూబాబాద్, ఆగస్టు30, ప్రభాతవార్త*

గత 14సంవత్సరాల నుండి పూర్తిస్థాయిలో మొక్కలు నాటుతూ వాటిని సంరక్షిస్తూ పర్యావరణాన్ని పరిరక్షిస్తున్న హరితమిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్నను బుధవారం 24వార్డు కౌన్సిలర్ మార్నేని వెంకన్న ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పి, అధికారులు, కౌన్సిలర్లు, విద్యార్థులను, ప్రజలను భాగస్వాములను చేసి హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నారన్నారు. పెరిగిపోతున్న కాలుష్యాన్ని, అంతరించిపోతున్న జీవవైవిధ్యాన్ని రక్షించాలని ప్రజల్లో చైతన్యాన్ని తీసుకొస్తున్నారని కొనియాడారు. దీనిలో భాగంగా మున్సిపల్ జీవవైవిధ్య కమిటీ సభ్యులుగా ఎన్నికై మొక్కల శిక్షణ కోసం ప్రభుత్వం అనేక టూర్లకు కూడా పంపించడం జరిగిందన్నారు. ఇలాంటి వ్యక్తికి ప్రజలు కూడా తగిన ప్రోత్సాహన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో తుడుం నాగరాజు, పంజా కుమార్, జగన్, అనిల్, శరత్, నాగార్జున పాల్గొన్నారు.

## అన్నచెల్లెల అనుబంధానికి ప్రతీక రాఖీ



*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ఆగస్టు30, ప్రభాతవార్త*

అన్నచెల్లెల అనుబంధానికి ప్రతీక రాఖీ. నేడు రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని నెహ్రూసెంటర్‌లో రాఖీల దుఖాణాల వద్ద మహిళలు కిటకిటలాడారు. సోదరికి నాన్న తర్వాత నాన్నగా అన్న నిలబడుతాడు. రాఖీ పర్వదినం సందర్భంగా పట్టణంలోని రహదారులన్ని రద్దీగా మారాయి. బస్సులు కిటకిటలాడాయి. ఈ యెడాది రాఖీల ధరలు కొండెక్కాయని మహిళలు అంటున్నారు. రూ.100 నుండి 1000దాకా రేట్లు ఉన్నాయని అంటున్నారు. రాఖీ పర్వదినం సందర్భంగా మెట్టినింటి నుండి సోదరి పుట్టింటికి వచ్చి తన సోదరునికి రాఖీ కట్టి మిఠాయిలు తినిపిస్తుంది. దీంతో సోదరుడు తనకు తోచిన విధంగా కానుకలు అందజేస్తాడు. కుటుంబం అంతా కలువడంతో పండుగవాతావరణం ఏర్పడుతుంది.

## శ్రీచైతన్య విద్యాసంస్థలకు కొమ్ముకాస్తున్న డిఈవో

*మహబూబాబాద్, ఆగస్టు30, ప్రభాతవార్త*

శ్రీచైతన్య విద్యాసంస్థలకు కొమ్ముకాస్తున్న కరీంనగర్ డిఈవో, హుజురాబాద్ ఎంఈవోలను తక్షణమే సస్పెండ్ చేయాలని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్ చేశారు. పిడిఎస్‌యు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం స్థానిక బట్టు అంజయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ గుర్తింపు లేకుండా కరీంనగర్ జిల్లా హుజురాబాద్‌లో శ్రీచైతన్య పాఠశాలను నిర్వహిస్తున్న యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని




ఆందోళన నిర్వహించిన పిడిఎస్‌యు నాయకులపై పాఠశాల యాజమాన్యం, పోలీసులు కుమ్మక్కై నలుగురిపై పెట్టిన తప్పుడు కేసులను వెంటనే వెనక్కితీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి సంబందిత విషయం విచారణ జరిపించి యాజమాన్యంతోపాటు వారికి సహకరిస్తున్న డిఈవో, ఎంఈవోలను తక్షణమే సస్పెండ్ చేసి విద్యార్థి నాయకులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. శ్రీచైతన్య విద్యాసంస్థలలో జరుగుతున్న ఫీజుల దోపిడిపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని, లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఆయన వెంట సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగులకు పిఆర్‌టియు సంపూర్ణ మద్దతు



*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ఆగస్టు30, ప్రభాతవార్త*

గత 15సంవత్సరాలుగా వివిధ శాఖల్లో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న వారిని వెంటనే రెగ్యులరైజ్ చేయాలని పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం వారు సమ్మె చేస్తున్న దీక్షా శిబిరానికి వెళ్లి పిఆర్‌టియు తరుపున సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలన్నారు. వనికితగిన వేతనాన్ని అందజేయాలన్నారు. హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి, రాంజీనాయక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ నాయకులతో జెసి ప్రత్యేక సమావేశం





## బిఎల్ఓలకు కిట్‌లు పంపిణీ

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ కలెక్టర్, అశ్వారావుపేట నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి రాంబాబు ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2023 అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు నూతన ఓటరు నమోదు చేసుకునేందుకు ఈనెల 19వ తేదీ వరకూ అవకాశం ఉందన్నారు. వీటితో పాటు సెప్టెంబర్ 2, 3 తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం అన్ని బూత్‌ల వద్ద జరుగుతాయని ఆ రెండు రోజులు బిఎల్ఓలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉంటారని అన్నారు. రాజకీయ పార్టీల నాయకులతో మాట్లాడుతూ వారి ఏజెంట్‌లను నియమించుకోవాలని కోరారు. అనంతరం బిఎల్ఓలతో సమావేశం నిర్వహించి వారికి ఓటరు నమోదుపై ఇతర అంశాలపై అవగాహన కల్పించారు. ఎన్నికల కమీషన్ నుండి వచ్చిన కిట్‌లను బిఎల్ఓలకు అడిషనల్ కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపిడిఓ శ్రీనివాసరావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ మీటింగ్ హాల్ కొరకు ఎమ్మెల్యేకు వినతి



*అశ్వారావుపేట అర్బన్, ఆగస్టు 30 ప్రభాతవార్త:*

నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలో ఐసిడిఎస్ మీటింగ్‌హాల్ ఏర్పాటు చేయాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. బుధవారం ఎమ్మెల్యే స్వగ్రామమైన తాటిసుబ్బన్నగూడెం వెళ్ళిన ఐసిడిఎస్ అదికారులు, అంగన్‌వాడీ టీచర్‌లు ముందుగా రక్షాభందన్ పురస్కరించుకొని రాఖీలు కట్టారు. అదే విధంగా అంగన్‌వాడీ కార్యాలయానికి ప్రహరీ గోడ మంజూరి చేయడంతో పాటు అన్ని విధాలుగా అండగా ఉంటున్న క్రమంలో మెచ్చాను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం మీటింగ్ హాల్ ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేయగా సానుకూలంగా స్పందించిన మెచ్చా తప్పకుండా ఏర్పాటు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ రోజారాణి, సూపర్‌వైజర్‌లు విజయలక్ష్మి, సౌజన్య, అంగన్‌వాడీ టీచర్‌లు జ్యోతి, రాధ, సరస్వతి, సీతామహాలక్ష్మి, శిరీష, మణి, వాణి, లలిత, ఉష తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కళాశాల డీన్‌గా హేమంత్ కుమార్ నియామకం

*అశ్వారావుపేట అర్బన్, ఆగస్టు 30 ప్రభాతవార్త:*



స్థానిక ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్‌గా హేమంత్ కుమార్ నియామకం కాబడ్డారు. హేమంత్ వైరా కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్‌గా పనిచేస్తుండగా పదోన్నతిపై స్థానిక కళాశాలలో అసోసియేట్‌గా నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

## . నేడు గాయత్రీ మాతా అంతర్‌మందిర దర్శనము

*దమ్మపేటరూరల్,ఆగష్టు 30 ప్రభాతవార్త :*

రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని నేడు గురువారం ఉదయం 7.30నిమిషాల నుండి 11.30 నిమిషాల వరకు శ్రీ గాయత్రీ మాతా అంతర్‌మందిర్ దర్శనము భక్తులకు ధర్శనముగా అవకాశం కల్పిస్తున్న ఆశ్రమ వ్యవస్థాపకులు ప్రేమ్ సుస్థిర మూర్తిజీ తెలిపారు. శుచి, శుభ్రతతో కులమతాలకు అతీతంగా ఎవరైనా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చునని అన్నారు. సంవత్సరానికి ఒక సారి వచ్చే ఈ ధర్శనానికి పూర్వజన్మ పుణ్య ఫల యోగము సిద్దిస్తేనే ఈ మహాత్కార్యంలో పాల్గొనే అవకాశం దక్కుతుందన్నారు. సూక్ష్మ గురువుల అదేశానుసారం వాంరి సంరక్షణలో మాత్రమే ఆలయ అంతర్ ధర్శనము నకు యోగ్యులని మూర్తిజీ తెలిపారు.

## ఓటరు నమోదుపై అవగాహనా కార్యక్రమం



*అన్నపురెడ్డిపల్లి, ఆగష్టు 30, ప్రభాతవార్త*

ఓటరు నమోదు, తొలగింపు, సవరణలపై మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో బి.యల్.ఓ లకు ప్రత్యేక అవగాహనా కార్యక్రమాన్ని బుధవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ పర్సా రాంబాబు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల సెక్టార్ అధికారులు, బి.యల్.ఓ సూపర్ వైజర్లు, బి.యల్.ఓ లను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సెప్టెంబరు 2, 3 తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంనిర్వహించటం జరుగుతుందని, సంబందిత పోలింగ్ స్టేషన్లలో బి.యల్.ఓలు ఉదయం 10 గంటల నుండిసాయంత్రం 4 గంటల వరకు అందుబాటులో ఉండాని, నూతన ఓటరు లిస్టును మాత్రమే ప్రదర్శనలోఉంచాలని, ఓటరు నమోదు ప్రక్రియలలో అన్ని పార్టీల రాజకీయ నాయకులను కూడా భాగస్వామ్యం చేసుకుని2023 అక్టోబరు 1 నాటికి 18 సంవత్సరాలు నిండే యువత ఓటు హక్కు కలిగి ఉండేలా అవగాహనకల్పించాలన్నారు. అర్హులైన వారికి ఓటు హక్కు కల్పించటంలో నిర్లక్ష్యం వహించ వద్దన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు జగదీశ్వర ప్రసాద్, షాదియా సుల్తానా, ఎంపిడిఓ అన్నపూర్ణ, ఎంపిఓ షబానా, ఆర్.ఐ మధు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## శివాలయానికి సీలింగ్ ఫ్యాన్ల వితరణ



*అన్నపురెడ్డిపల్లి, ఆగష్టు 30, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయానికి కొత్తగూడేనికిచెందిన మార్వాడీ వ్యాపారులు 25 సీలింగ్ ఫ్యాన్లను బుధవారం ఆలయ సిబ్బంది అందజేశారు. గత నెలకుటుంబ సమేతంగా స్వామివారి దర్శనానికి ఆలయానికి విచ్చేసినప్పుడు ఆలయ ప్రాంగణంలో నిర్మించినఅన్నదాన షెడ్లలో ఫాన్లు లేకపోవటం గమనించి సీలింగ్ ఫ్యాన్లు వితరణ చేసినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగాఆలయం తరపున వారికి మేనేజర్, సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ జూనియర్‌అసిస్టెంట్ సంపత్, ప్రధానార్చకులు సత్యనారాయణ శర్మ, వ్యాపారులు రమేష్ రాటి, నారాయణ్ సేట్, శంకర్, గోపాల్, పన్నాలాల్, హీరాలాల్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా సాయిబాబ స్వచ్ఛవ్రతాలు



*దమ్మపేట, ఆగస్టు 30 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని గుత్తవారిగూడెం గ్రామంలో వేంచేసి ఉన్న కల్యాణ సాయిబాబ మందిరంలో బుధవారం సాయిబాబ స్వచ్ఛ వ్రతాలను ఘనంగా నిర్వహించారు. గురుపౌర్ణమి పురస్కరించుకొని మందిరంలో పురోహితుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సామూహిక స్వచ్ఛ వ్రతాల్లో పలువురు భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

## తహశీల్దార్‌కు మీ సేవా నిర్వాహకుల వినతి



*దమ్మపేట, ఆగస్టు 30 ప్రభాతవార్త:*

మండలంలోని మీ సేవా నిర్వాహకులు బుధవారం స్థానిక తహశీల్దార్ ముజాహుద్దీన్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మీ సేవా నిర్వాహకులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మీసేవ కమీషన్‌లు పెంచడం జరగలేదని ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో మీ సేవ నిర్వహణ చాలా కష్టంగా ఉందని అన్నారు. అదే విధంగా మీసేవలో సర్వీసులు చాలా తీసివేయడం జరిగిందని దీని వలన ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొన్నారు. గతంలో మా సమస్యలపై సమ్మె నోటీస్ ఇవ్వగా నాలుగు నెలల్లో మాయొక్క సమస్యలు తీరుస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినా నేటివరకూ నేరవేర్చలేదన్నారు. తమ సమస్యలు గౌరవ ముఖ్యమంత్రి, ఐటి మంత్రి దృష్టికి చేరే వరకూ తాము శాంతియుతంగానే నిరసనలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ రామారావు, ఉదయగిరి శివ, కోటేశ్వరావు, మహేష్, అప్పన్న, పూనెం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌ఎం, పిఇటిలతో ఎంఇఓ సమావేశం



*దమ్మపేట, ఆగస్టు 30 ప్రభాతవార్త:*

మండల కేంద్రం దమ్మపేటలో గల మండల విద్యావనరుల కేంద్రంలో బుధవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పిఇటి, పిడిలతో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంఇఓ కీసరి లక్ష్మి మాట్లాడుతూ పాఠశాలలో సెప్టెంబర్ 11వ తేదీ నుండి 13వ తేదీ వరకూ మూడు రోజుల పాటు విద్యార్థిని, విద్యార్థులకు జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో ఆటల పోటీలు నిర్వహించాలని అన్నారు. ఆరోగ్యకరమైన వాతావరణంలో క్రీడలు నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ముష్టిబండ హెచ్‌ఎం, పిడి ఆరోగ్యం, పిఇటిలు రామానాథం, కృష్ణ, భద్ర, పద్మ, వాణి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# రూ. 50 వేలు విరాళం

*నడిగూడెం, ఆగస్టు 30 ప్రభాతవార్త*



మండల కేంద్రమైన నడిగూడెం శ్రీ కోదండరామస్వామి ఆలయంలో కళ్యాణ మండపం నిర్మాణానికి గాను దాత ముందుకు వచ్చి రూ. 50,016 విరాళం ప్రకటించారు. సూర్యాపేటకు చెందిన పోల ప్రదీప్‌కుమార్ – రమ్య దంపతులు విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు బుధవారం అందజేశారు. కళ్యాణ మండప నిర్మాణానికి, ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కమిటీ సభ్యులు కోరారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ కమిటీ అధ్యక్షుడు వెంకటరత్నం, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు గుప్తా, సభ్యులు వందనపు సూర్యప్రకాష్‌రావు, కొండా దుర్గారావు, జెల్లా గణేశ్వరరావు దాతలను అభినందించారు.

# మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్



*దేవరకొండ.30ఆగష్టు,ప్రభాతవార్త:*

దేవరకొండ పట్టణంలోని మహబూబ్‌నగర్ రోడ్డు ఎంకెఆర్ కళాశాల కామన వద్ద బుధవారం స్కూల్ బస్ బైక్‌ను ఢీ కొట్టడంతో,బైక్‌పై ప్రయాణిస్తున్నవారికి గాయాలు కాయాలతో ఉన్నవారిని అటునుండి తన పర్యటనకు వెళుతున్న దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ఆగి వెంటనే పోలీస్ వాహనంలో క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి పంపించి ఎమ్మెల్యే తన మానవత్వం చాటుకున్నారు. అంతేకాకుండా డాక్టర్‌లతో మాట్లాడి వెంటనే చికిత్స అందించాలని కోరారు.

# మృతుని కుటుంబానికి ఆర్ధిక సహాయం అందజేసిన బుసిరెడ్డి పౌండేషన్



*హాలియా, ప్రభాతవార్త. అగస్టు 30:*

హాలియా మున్సిపాలిటీ 12వ వార్డుకు చెందిన అకుల సైదులు మృతి చెందడంతో బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి బుధ వారం కుటుంబ సభ్యులు అకుల నరేష్‌కు 10వేల రూపాయల అర్ధిక సహాయాన్ని అందజేశారు. ఈసందర్భంగా పాండురంగారెడ్డి మాట్లాడుతూ సాగర్ నియోజకవర్గంలో చనిపోయి అర్ధికంగా ఇబ్బంది ఉన్న నిరుపేద కుటుంబా నికి బుసిరెడ్డి పండేషన్ ఎల్లప్పుడు అర్దిక సహాయం అందజేస్తూ అన్న దానం చేయడానికి కూడా సిద్దంగా ఉంటుందని తెలిపారు. కార్య క్రమంలో సర్పంచ్ శాగం శ్రావణ్‌కుమార్‌రెడిన్డ, ప్రభావతి సంజీవరెడ్డిరె, జనార్ధన్‌రెడ్డి, బుర్రి రాంరెడ్డి, వీవీఎస్ ప్రసాద్, మెండే అనిల్ కుమార్ యాదవ్, సంతోష్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, మేకల సతీష్, వాడపల్లి శ్రీను, బ్రహ్మ చారి, అనుముల కోటేష్, ఇస్త్రం లింగస్వామి, పాల్గొన్నారు.

# కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ బదిలీ

*వైరా,ఆగస్ట్30,ప్రభాతవార్త:*

వైరా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ జె.హేమంత్‌కుమార్ పదోన్నతిపై అశ్వారావుపేట కళాశాలకు బదిలీ చేసూనత సంబంధిత అధికారులు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. అశ్వారావుపేట అసోసియేట్ డీన్‌గా బదిలీ అయ్యారు. ప్రస్తుత వనయవసాయ కళాశాల రాజేందర్‌నగర్‌లో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ ఏ.శైలజను నూతన ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా నియమించారు. వైరా కృషి విజ్ఞాన కేంద్రంలో గత కొన్ని సంవత్సరాలుగా సేవలందించిన హేమంత్‌కుమార్ రైతు బాంధవుడిగా పేరు పొందారు. రైతులకు అన్ని విషయాల్లో చేదోడువాదోడుగా ఉంటూ వ్యవసాయ క్షేత్రంలో నూతన వంగడాల సృష్టికి కృషి చేశారు.

# వైరా రిజర్వాయర్ రహదారి నిర్మాణంపై కలెక్టర్‌కు అఖిలపక్షం వినతి



*వైరా,ఆగస్ట్30,ప్రభాతవార్త:*

వైరా రిజర్వావయ్‌కు వెళ్లే వంద అడుగులు రహదారి 50 అడుగులు ఆక్రమణకు గురైంది. కనీసం 66 అడుగులు రహదారిగా ఉంచాలని అఖిలపక్షం జిల్లా కలెక్టర్ గౌతమ్‌ను కలిససి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆక్రమణలు తొలగించి అభివృద్ధి చేస్తామని కలెక్టర్ అఖిలపక్ష నాయకులకు హామీ ఇచ్చారు. పలు రికార్డులు కలెక్టర్‌కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో బొంతు రాంబాబు, కట్ల రంగారావు, ఏదునూరి సీతారాములు, అర్జున్‌రావు, యామాల గోపాలరావు, కిలారు సురేందర్, సూర్యదేవర వెంకటకృష్ణ, మందడపు మధుసూదన్‌రావు, తోట నాగేశ్వరరావు, కొంగర సుధాకర్, ఏలే భద్రయ్య, రాఘవరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మర్రి జనార్ధర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి



*హాలియా, ప్రభాతవార్త. అగస్టు 30:*

నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి కాంగ్రెస్ నాయకులపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్ తెలిపారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి పిలుపు మేరకు యువజన కాంగ్రెస్ అధ్వర్యంలో జనార్ధన్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని హాలియా ఎస్.ఐ.కి వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ నాయకులపై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని, జనార్ధర్‌రెడ్డిపైకేసు నమోదు చేసి చర్యలు తీసు కోవాలని వినతి పత్రంలో కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు పగడాల నారగజుయాదవ్, సల్ల హను మంతరెడ్డి, కూరాకుల శ్రీనివాస్, వసంత్‌కుమార్, మేకల శ్రీకాంత్, నకిరేకంటి సైదులు, సురభి హరిబాబు, రాజశేఖర్, బాలకృష్ణ, ప్రకాష్‌రెడ్డి, చింటూ వినోద్ పాల్గొన్నారు.

# ఉన్నత చదువు కోసం ఆర్ధిక సహాయం అందజేత



*చిట్యాల, ఆగస్టు 30 ప్రభాతవార్త*

చిట్యాల మున్సిపాలిటీలోని నిరుపేద కుటుంబానికి చెందిన ముశం జయకిషన్ ఉన్నత చదువు కొనసాగించడం కోసం ఆర్ధికంగా భాదపడుతున్నాడని తెలుసుకున్న గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్టు చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి రూ. 10 వేలు ఆర్ధిక సహాయం అందజేశారు. బుధవారం ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు నగదును విద్యార్ధికి అందజేశారు.




# నెమలి వేణుగోపాలస్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్



*వైరా,ఆగస్ట్30,ప్రభాతవార్త:*

వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్ధి, వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ బుధవారం నెమలిలిలో శ్రీవేణుగోపాలస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, అర్చకులు బానోతు మదన్‌లాల్‌కు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గన్నవరం గ్రామానికి చెందిన వివాహ వేడుకల్లో పాల్గొన్న వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ నూతన దంపతులైన శశిధర్‌రెడ్డి, లక్ష్మీలను ఆశీర్వదించారు. వైరాలో కామిశెట్టి కళ్యాణ మండపంలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్న మదన్‌లాల్ నూతన దంపతులను ఆశీర్వదించారు.

**పలువురిని పరామర్శించిన మదన్‌లాల్**

దాచాపురం గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించారు. గరికపాడు గ్రామంలో ఇటీవల మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో గరికపాడు సొసైటీ అధ్యక్షులు అయిలూరి కృష్ణారెడ్డి, గన్నవరం ఎంపిటిసి యర్రమల సౌజన్య, కౌన్సిలర్ చల్లగొండ నాగేశ్వరరావు, మాదినేని దుర్గాప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, శివ, గుజ్జర్లపూడి దేవరాజు, శీలం వెంకటరామిరెడ్డి, శీలం కృష్ణారెడినడ, దగ్గుల శ్రీనివాసరెడ్డి, చింతలఫలి వెంకన్న, శీలం వెంకటకోటారెడ్డి, కోరె సత్యనారాయణ, షేక్ నాగుల్‌మీరా, కారుకొండ బోస్, మాజీ సర్పంచ్ కోరె వెంకటేశ్వర్లు, మాతంగి వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, పిచ్చారావు పాల్గొన్నారు.

# కాపా లోహితకు పలువురు అభినందనలు



*వైరా,ఆగస్ట్30,ప్రభాతవార్త:*

ఆర్ధికంగా వెనుకబడి ఉన్న విద్యార్ధులు ఉన్నత ఆశయాలతో లక్ష్యాన్ని అవరోధించాలని లయన్స్‌క్లబ్ గవర్నర్ నంబూరి మధు, కాపా మురళీకృష్ణ అన్నారు. బుధవారం వైరాలోని వేద పాఠశాలలో కాపా లోహితకు ఎంఎస్ గైనిక్ సీటు సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ నిరుద్యోగ యువత క్లబ్ ద్వారా లబ్ది పొంది ఉన్నత స్ధానాలు అధిరోహించాలని అన్నారు. అనంతరం లోహితను ఘనంగా సన్మానిం చారు. వేద పాఠశాలలోని గురువులు, శిష్య బృందానికి రూ.7వేలు విలువ చేసే వస్త్రాలను బహూకరించారు. ఖమ్మంకు చెందిన నిరుపేద ఎంబిబిఎస్ విద్యార్ధిని నకిరికంటి లక్ష్మీప్రియకు హాస్టల్ ఖర్చు నిమిత్తం రూ.5వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ ఉపేందర్, డాక్టర్ శ్యామ్‌బాబు, లగడపాటి ప్రభాకర్, చింతలపూడి వెంకటేశ్వరరావు, చింతోజు నాగేశ్వరరావు, హనుమాయమ్మ, మచ్చా రామారావు తదితరరులు పాల్గొన్నారు.

# రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలి

*నడిగూడెం, ఆగస్టు 30 ప్రభాతవార్త*

మండలంలోని వేణుగోపాలపురం నుండి క్రాస్‌రోడ్డు వరకు రహదారి అధ్వాన్నంగా తయారైనందున మరమ్మత్తులు జరిపించాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దొంతగాని శ్రీనివాస్ కోరారు. రెండు కిలోమీటర్ల బిటి రోడ్డు గుంతలు పడి అధ్వాన్నంగా తయారైందన్నారు. వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందన్నారు. ద్విచక్రవాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

# కల్లూరులో పొంగులేటికి ఘన స్వాగతం

- కొండూరి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ- పొంగులేటిని సాదరంగా ఆహ్వానించిన మాజీ మంత్రి సంభాని





**కల్లూరు, ఆగస్టు 30, ప్రభాతవార్త**

మాజీ ఖమ్మం పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రచార కోకన్వీనర్‌గా నియమితులైన తరువాత తన సొంత మండలం కల్లూరులోని అడుగుపెడుతున్న తరుణంలో పొంగులేటి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్న కొండూరు సుధాకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. మండలంలో కాంగ్రెస్ వర్గ విబేధాలు ఉన్నప్పటికీ కాంగ్రెస్ శ్రేణులంతా ఒక్కటిగా ఏకమై తమ పార్టీ నాయకత్వాన్ని బలపరిచే విధంగా స్వాగతించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ కల్లూరు మండలంలో హనుమతండా నుండి బయలుదేరి ర్యాలీకి సంఘీభావం తెలుపుతూ పొంగులేటిని సాదరంగా ఆహ్వానించారు. కల్లూరు నుంచి చిన్నకోరుకొండి వరకు కార్లు, మోటార్ సైకిళ్ళతో భారీ ర్యాలీ నిర్వహించారు. కల్లూరు ప్రధాన కూడలి నందు గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కల్లూరు నుంచి చిన్నకోరుకొండి వరకు భారీ ర్యాలీగా బయల్దేరి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ పెద్దబోయిన దుర్గా ప్రసాద్, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెద్దబోయిన దుర్గా ప్రసాద్, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, కాటేపల్లి కిరణ్, మట్టూరి జనార్ధన్, హనుమతండా సర్పంచ్ ధరావత్ మోహన్ నాయక్, కస్తాల నరేందర్, అభిమానులు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించకపోతే ll నుంచి నిరవధిక సమ్మె

**కల్లూరు, ఆగస్టు 30, ప్రభాతవార్త**



అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల సమస్యలు పరిష్కరించకపోతే సెప్టెంబర్ 11 నుంచి నిరవధిక సమ్మె చేయనున్నట్లు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణపు వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక అంగన్‌వాడీ కార్యాలయం ఆవరణలో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల యూనియన్ సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కల్లూరు ప్రాజెక్ట్ పరిధిలో పనిచేస్తున్న టీచర్లు, హెల్పర్లు సుమారు 200 మంది సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణపు వెంకటేశ్వరరావు సమక్షంలో అనుబంధ యూనియన్ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్‌లో టీఆర్ఎస్‌కెవి నుండి చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ 70 వేల మంది అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ పనిచేస్తున్నారని, వారందరూ బలహీన వర్గాలకు చెందిన వారని, చాలీ చాలని జీతాలతో జీవితాలు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత 40 సంవత్సరాలకు పైగా అంగన్‌వాడీ ప్రాజెక్టులో పనిచేస్తూ పేద ప్రజలకు సేవలందిస్తున్న వారికి కనీస వేతనం కూడా ప్రభుత్వం ఇవ్వట్లేదని ఆరోపించారు. సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 11 నుండి చేపట్టే నిరవధిక సమ్మె జయప్రదం చేయాలని అందరూ ఐక్యంగా సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్. విఠల్, యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి. రమ్య, కె. సుధారాధ, యూనియన్ జిల్లా నాయకులు నాగమణి, శ్రీదేవి, వేమిరెడ్డి శ్రీదేవి, వడ్డే ప్రభావతి, జి.అంజలి, బి.విజయలక్ష్మి, డి. లక్ష్మి, ఎం. హేమలత తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులకు ఎలక్షన్లు వచ్చినప్పుడే ప్రజలు గుర్తుకొస్తారుః ఎమ్మెల్యే భగత్

**హాలియా, ప్రభాతవార్త. ఆగస్టు 30:**

కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఎలక్షన్లే వచ్చినప్పుడే ప్రజలు గుర్తుకొస్తారని సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. బుధవారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గుర్రంపోడు మండలంలోని పిట్టలగూడెం, నిడమనూరు మండలంలోని వెంకటాపురం, పెద్దవూర మండలంలోని చింతపల్లి, కెకెతండా , ఎర్రగుంట తండాలకు చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఅర్ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే నోముల భగత్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ బీఅర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఅర్ అభివృద్ధి సంక్షేమ పథకాలు చూసి వివిధ పార్టీల కార్యకర్తలు బీఅర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఫోరం జిల్లా అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు, జెడ్‌పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, జటావత్ రవి నాయక్, కర్ణ బ్రహ్మారెడ్డి, సుంకిరెడ్డి వెంకట్‌రెడ్డి, భారతి కొండలు, కిషన నాయక్, సురేందర్, వైస్ ఎంపీపీ ధనుంజయ్ ముత్యాలు, చంద్రశేఖర్‌రావు,



చక్రవర్తి, నర్సింహా, యాదయ్య, వేణుగోపాల్, శ్రీనివాస్‌రెడ్డి, మల్లయ్య, శంకర్‌నాయక్, రమేష్, లింగయ్య, జంగయ్య, అశోక్, కనకయ్య, రమేష్, అమరేందర్‌రెడ్డి, హరికృష్ణ, అనిల్, శివ, శ్రీశైలం, నాగరాజు, సత్య నారాయణ, చిరంజీవి, రాజు, శివ, నాగరాజు, వినోద్, ప్రవీణ్, శంకరయ్య, రమేష్, రాములు, వెంకన్న, రాంబాబు, సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ టీచర్స్ అయాలను రెగ్యులర్ చేయాలిః సీఐటీయు

**హాలియా, ప్రభాతవార్త. ఆగస్టు 30:**

అంగన్‌వాడీ టీచర్స్, అయాలను రెగ్యులర్ చేయాలని సీఐటీయు జిల్లా ఉపాధ్యాక్షులు అవుతా సైదులు డిమాండ్ చేశారు. బుధవారం అంగన్‌వాడీ టీచర్లు, అయాలు నిరవధిక సమ్మెలోకి దిగడానికి ఐసీడీఎస్ పెద్దవూర ప్రాజెక్టు ఏసీడీపీవో సువర్ణకు సమ్మె నోటీస్‌లను అందజేశారు. ఈసంద ర్భంగా మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లు, అయాలు సేవలు మరువలేనివని, శిశు మరణాలు తగ్గించడంలో వారి పాత్ర కీలకంగా ఉందన్నారు. కానీ వీరికి వేతనం చెల్లించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్నాయని అవేదన వ్యక్తంగా చేశారు. పెరిగిన ధరలకనుగుణంగా కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్ డ్యూటీ



చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సెప్టెంబర్ 11 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మెలోకి వెళ్తామని దీనికి రాష్ట్ర ప్రభుత్వమే బాద్యత వహించాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు రాజ్యలక్ష్మి, అచ్చమ్మ, అండాలు, వజ్రమ్మ, పద్మ, విజయ తదితరులు పాల్గొన్నారు.




# బీటీ రోడ్లుకు రూ. 10 కోట్లు మంజూరు

## సీఎం కేసీఆర్‌కు ఎమ్మెల్యే సండ్ర కృతజ్ఞతలు

**సత్తుపల్లి, ఆగస్టు 30, ప్రభాతవార్త:**



సత్తుపల్లి నియోజకవర్గంలో పలు మండలాల్లోని గ్రామాలలో ప్రజలకు అవసరమైనటువంటి ప్రాంతాలలో బీటీ రోడ్లు మంజూరు కోసం రూ .10 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. నియోజకవర్గంలో మంజూరైనటువంటి బీటీ రోడ్లకు ఎస్‌డిఎఫ్ నిధులు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసిన కాపీని బుధవారం పత్రికలకు విడుదల చేశారు. నియోజకవర్గ అభివృద్ధిని నిధులు మంజూరు చేసినటువంటి ముఖ్యమంత్రి కేసీఆర్, పంచాయతీ రాజ్ శాఖమంత్రి ఎర్రబల్లి దయాకర్‌రావులకు ఎమ్మెల్యే సండ్ర వెకంట వీరయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంజూరైన నిధులతో ఈ దిగువ తెలిపిన గ్రామాలలో బీటి రోడ్లు నిర్మించనున్నారు. టేకుపల్లి నుండి కొర్లగూడెంవరకు రూ. 4 కోట్ల 50 లక్షలతో రోడ్డు నిర్మాణం, లంకపల్లి పీడబ్ల్యూడి రోడ్డు నుండి కిష్టారం వయా గురవాయగూడెం రోడ్డుకు రూ. 2 కోట్లు, మండాలపాడు నుండి మొండికుంట రోడ్డుకు రూ. 1 కోటి 50 లక్షలు, గంగారం నుండి సత్యనారాయణపురం వరకు రూ. 2 కోట్లతో బీటి రోడ్లకు మంజూరైనట్లు ఎమ్మెల్యే సండ్ర తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం సహాయ సహకారాలు అందిస్తున్న సీఎం కేసీఆర్‌కు రానున్న కాలంలో ఆశీర్వదించాలని ప్రజలను ఎమ్మెల్యే సండ్ర వెంక వీరయ్య కోరుతున్నారు.

# నేటి నుండి ఈ వి యం ల పై అవగాహన

**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 30, ప్రభాతవార్త**



ఎన్నికలు సమీపిస్తుండటంతో ప్రజలలో ఈవియంలు - వివిప్యాడ్ ల పై ఆగష్టు 31 నుండి సెప్టెంబరు8 వరకు అవగాహన కల్పించ నున్నట్లు ఎంపిడిఓ అన్నపూర్ణ బుధవారం తెలియజేశారు. మండలంలోని అన్ని పంచాతీలలో ఈవియంలు - వివిప్యాడ్ ల ద్వారా ఓటు వేసే ప్రక్రియను ప్రదర్శించటం జరుగుతుందని, ప్రజలలో ఎలక్ట్రానిక్ ఓటింగ్‌పై అనుమానాలు నివృత్తి చేసే ందుకు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం ఏర్పాటుచేయటం జరిగిందన్నారు. మండలంలో తొలుత అబ్బుగూడెం గ్రామం నుండి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించటం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అన్నారుగూడెం అంగన్‌వాడీల్లో రక్షా బంధన్



**తల్లాడ, ఆగస్టు 30, ప్రభాతవార్త**

మండలంలోని అన్నారుగూడెంలోని అయిదు అంగన్‌వాడీల్లో బుధవారం రక్షాబందన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్ ఇమ్మడి పద్మ చెట్లను రక్షించాలనే ఉద్దశ్యంతో పర్యావరణ హితమైనరాఖీలను తయారు చేసి చిన్నారులతో కలిసి మొక్కను నాటి అంగన్‌వాడి ప్రాంగణంలోని చెట్టుకు రాఖీ కట్టి మొక్కులపై ప్రేమను చాటారు, ఈ కార్యక్రమంలో ఆయా ముత్యాలు ,గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

# కేసిఆర్, ఎమ్మెల్యే కందాళ చిత్రపటాలకు పాలాభిషేకం

*నేలకొండపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త:*



ముఖ్యమంత్రి కేసిఆర్‌ను ఒప్పించి పాలేరు నియోజకవర్గం అభివృద్ధి కోసం రూ.125 కోట్లు నిధులు మంజూర్ చేయించిన పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి కృషిని కొనియాడుతూ బుధవారం నేలకొండపల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు ఆనందోత్సవాలతో వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్బంగా ముఖ్యమంత్రి కేసిఆర్, పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి చిత్రపటంకు మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పాలాభిషేకం చేసారు. ఈ సందర్బంగా మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య మాట్లాడుతూ నిరంతరం ప్రజలలో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ, పిలిస్తే పలికే నాయకుడు ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి అని ఆయన కొనియాడారు. మరొక పర్యాయం పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి కారు గుర్తుకు ప్రజలు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. పాలేరు నియోజకవర్గంకు భారీ ఎత్తున నిధులు మంజూర్ చేసిన ముఖ్యమంత్రి కేసిఆర్‌కు, పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డికి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య కృత్ఙతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ కార్యదర్శి యెన్నబోయిన శ్రీను, అమ్మగూడెం, మంగాపురంతండా, ఆచార్లగూడెం గ్రామాల సర్పంచ్‌లు గండు సతీష్, భూక్య సుధాకర్, రేగూరి శ్రావణ్‌కుమార్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవీటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, మండల బిఆర్ఎస్ నాయకులు మేళ్ళచెరువు నాగేశ్వరరావు, పాపినేని వెంకటనారాయణ, కుండా శ్రీనివాసరావు, బచ్చలకూరి శ్రీనివాసరావు, దేగల నర్సింహరావు, బాజా నాగేశ్వరరావు, కైలాసపు వెంకటేశ్వర్లు, మోరం మల్లయ్య, కొండా కనకప్రసాదు, సామాల కోటేశ్వరరావు, పగిడికత్తుల రాంబాబు, మాదాసు ఆదాం, భూక్య వెంకటేశ్వర్లు, పగిడికత్తుల వెంకటేష్, బొలికొండ వెంకటనారాయణ, కుక్కల సామేలు, నేరెళ్ళ నర్సింహరావు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సతీష్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలు వెనక్కితీసుకోవాలి



ఎల్కతుర్తి ఆగష్టు 30 ప్రభాతవార్త:

హుస్నాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే వొడితల సతీష్‌బాబుపై కాంగ్రెస్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ చేసిన అనుచిత వ్యాక్యలను బేషరతుగా వెనక్కి తీసుకోవాలని మండల బిఆర్ఎస్ అధ్యక్షులు సమ్మయ్య గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన హన్మకొండ జిల్లాపరిషత్ చైర్మన్ డా.సుధీర్‌కుమార్ జన్మదిన వేడుకలల్లో మాట్లాడుతూ కాంగ్రెస్ పాలన నచ్చకే ప్రజలు గద్దె దించారని ఇంకా ఏదోకావాలని మా ఎమ్మెల్యేపై నోరు జారడం దిగజారుడు తనం అన్నారు. ఎన్నిరకాలుగా ఆరోపను చేసినా బిఆర్ఎస్‌ను ఓడించలేరని అభివృద్ధికి కట్టుబడిన ఎమ్మెల్యే సతీష్‌ను ఓడించడం మీ సాధ్యం కాదని అన్నారు. గతంలో కాంగ్రెస్ అధికాంలో ఉండి మీరు ఎంపిగా చేయని అభివృద్ధి ఎమ్మెల్యే ఆచరణలో పెట్టి చేసి చూపించాడని ఓటమి భయంతో నిరాధారమైన ఆరోపనలు చేస్తే నియోజక వర్గంలో తిరగనియ్యమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి తంగెడ నగేశ్, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు పోరెడ్డి రవిందర్ రెడ్డి, బూరుగుల రామారావు, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు కడారి రాజు, సింగిల్ విండో వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, సోషల్ మీడియా మండల కన్వీనర్ గుండేటి సతీష్, జాగ్రుతి మండల అద్యక్షులు విక్రమ్ గౌడ్, కార్యదర్శి జూపాక జడ్సన్, మండల సీనియర్ నాయకులు గుండా ప్రతాప్ రెడ్డి, సురేశ్ రెడ్డి, సాతూరి చంద్రమౌళి, ఎంపిటిసి కోంరయ్య కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## ల్యాండ్రోమార్ట్ పనుల్లో వేగం పెంచండి

ప్రభాతవార్త- హన్మకొండ:

ల్యాండ్రోమార్ట్ పనుల్లో వేగం పెంచాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్, కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. బుదవారం ల్యాండ్రోమార్ట్, సెకండరీ ట్రాన్స్ఫర్ స్టేషన్ పనుల పురోగతి పనులను, జీడబ్ల్యూఎంసి అభివృద్ధి పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ మున్సిపల్ కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషతో కలిసి గ్రేటర్ వరంగల్‌లోని 11వ డివిజన్, పోతననగర్‌లో స్మార్ట్ సిటీ పథకం కింద కొనసాగుతున్న ల్యాండ్రోమార్ట్, సెంకండరీ ట్రాన్స్ఫర్ స్టేషన్ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్ధవంతంగా పూర్తి చేయుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్మార్ట్‌సిటి పథకం కింద మూడు కోట్ల రూపాయల వ్యవయంతో ఏర్పాటు చేస్తున్న లాండ్రోమార్ట్ పనుల్లో మిషనరీ ఇన్స్టాలేషన్ సివిల్ వర్క్ పూర్తయ్యాయన్నారు.

## రక్షాబంధన్‌తో విద్యార్థులలో సోదరభావం పెరుగుదల



*కామేపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త:*

రక్షాబంధన్‌తో విద్యార్ధులలో సోదరభావం మరింతగా పెరుగుతుందని హెచ్ఎం కామేశ్వర్‌రావు,ఎన్‌జిసి కన్వీనర్ పెసర ప్రభాకర్‌రెడ్డి అన్నారు.రక్షాబంధన్ ను కామేపల్లి మండలం ముచ్చర్ల జాస్తిపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం సాంప్రదాయబద్దంగా ఘనంగా నిర్వహించారు.6వ,తరగతి నుండి 10వ,తరగతి వరకు చదువుకుంటున్న బాలికలు ప్రతీ బాలుడ్ని తమ సోదరుడు,రక్షకుడుగా భావించి వారికి ఆత్మీయభావంతో రాఖీలు కట్టారు.బాలురు కూడా బాలికలను సోదరి సమానులుగా భావించి రాఖీలు కట్టారు.ఈ కార్యక్రమంలో స్కాట్ మాస్టర్ రఘుకుమార్,పిడి రవికుమార్, ఉపాధ్యాయులు మురళీకృష్ణ, ప్రసాద్, గంగ, కృష్ణ, కబీర్‌దాస్, బాబురావు, రంజాన్,పద్మ తదితరులు పాల్గొన్నారు.

## తప్పులు లేని ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించండి

పభాతవార్త- పోచమ్మమైదాన్:

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో తప్పులు లేని ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించాలని ఈఆర్‌వోజీడబ్ల్యూఎంసీ కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా పేర్కొన్నారు. బుదవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో 106 వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఏఈఆర్‌వోతో కలిసి అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాలు తూచా తప్పకుండా పాటించాలని, ఎన్నికలు సజావుగా నిర్వహించుటకు గాను సరైన ఓటర్ల జాబితాను తయారు చేయుటకు ఎన్నికల కమీషన్ తీసుకుంటున్న చర్యల గురించి ఆయన వివరించారు. అందులో భాగంగా ముసాయిదా ఓటర్ల జాబితా కొత్త ఓటర్ల నమోదు తొలగింపులు 1400 ఓటర్ల కన్నా ఎక్కువ ఉన్న పోలింగ్ కేంద్రానికి అదనంగా పోలింగ్ కేంద్రం ఏర్పాటు గురించి ఈ సందర్భంగా ఆయన వివరించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఉన్న పీడబ్ల్యూడి ఓటర్లు, ట్రాన్స్‌జెండర్‌లను గుర్తించి ఓటు హక్కు కల్పించేలా సహకరించాలని రాజకీయ పార్టీలను ఆయన కోరారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇచ్చిన సలహాలను సూచనలను పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. వాస్తవమైన ఓటర్ల లిస్టు తయారీ ఎన్నికలు సజావుగా నిర్వంహించడం గాను ప్రతి బుదవారం రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో వరంగల్, తహసీల్దార్ మహమ్మద్ ఇక్బాల్, బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ సిపిఎం పార్టీల నుండి కుమారస్వామి శ్యామ్‌సుందర్, రాజేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




## మల్లిబాబుయాదవ్‌ను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



*కామేపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన డిసిసిబి డైరెక్టర్,మాజీ జడ్‌పిటిసి,పొంగులేటి అనుచరుడు మేకల మల్లిబాబుయాదవ్‌నుకాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,బీసీ,ఎస్సీ,ఎస్టీ సంఘాల నాయకులు,బిజెపి నాయకులు బుధవారం పరామర్శించారు. పండితాపురంలోని వారి స్వగృహంకు వెళ్లి పరామర్శించారు.

ఇటీవల గ్రామంలో జరిగిన రాజకీయ ఘర్షణల నేపథ్యంలో జైలుకు వెళ్లి బెయిల్‌పై వచ్చిన మల్లిబాబుయాదవ్‌ను మాజీ డిసిసిబి చైర్మెన్ మువ్వ విజయబాబు,బల్లేపల్లి స్వతంత్ర మాజీ కార్పోరేటర్ చేతుల నాగేశ్వరావు,షేక్ ఫత్తే అహ్మద్,జిల్లా బిసి సంఘం నాయకులు లిక్కి కృష్ణారావు యాదవ్,పల్లెబోయిన చంద్రం యాదవ్ పరామర్శించిన అనంతరం మాట్లాడుతూ మల్లిబాబుయాదవ్ రాజకీయ ఎదుగుదలను జీర్ణించుకోలేక అధికార పార్టీకి చెందిన వారు అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపించారని విమర్శించారు.తప్పుడుకేసులతో మల్లిబాబుయాదవ్ ఎదుగుదలను అడ్డుకోలేరని అన్నారు.భవిష్యత్‌లో వారు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు జాలే శ్రీనుయాదవ్,తిరుమలరావు,గుమ్మ సైదులు,గూదే భద్రయ్య, మల్లెబోయిన శ్రీనివాస్,పంపాద్రి, ప్రభాకర్,పాపయ్య, లింగయ్య,వంశీ, ప్రభాకర్,రమేష్,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అభ్యాసన సామగ్రి పంపిణీ



*కామేపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం టేకులతండా ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు భద్రాచలం,ఖమ్మం ఐటిడిఏ సరఫరా చేసిన వాటర్ బాటిల్స్,పౌచ్,పెన్నులు,పెన్సిళ్లు,రబ్బర్లు,ఇతర అభ్యాసన సామాగ్రిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాలోత్ రాజా,ఉపాధ్యాయులు సపావట్ కిషన్ బుధవారం ఉచితంగా పంపిణీ చేశారు.అభ్యాసన సామాగ్రిని పంపిణీ చేసినందుకు విద్యార్థులు వారి తల్లిదండ్రులు,గ్రామస్తులు భద్రాచలం ఐటిడిఏ పివో,ఖమ్మం డిడి, ఏసిఎంవో రాములు,ఎస్సీ ఆర్‌పిబి.బాలకు కృత్ఙతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటి చైర్మెన్ లకావత్,స్వప్న,అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.

## ఎం.ఎల్.హెచ్.పి.ఎస్‌కి ఒక్కరోజు శిక్షణ

మహబూబాబాద్, ఆగస్టు30, ప్రభాతవార్త

జిల్లాలో ఉన్న మిడ్‌లెవల్ హెల్త్ ప్రొవైడర్స్‌కి పాలియేటివ్ కేర్ ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా వైద్యాధికారి అంబరీష బుధవారం ప్రారంభించారు. బెడ్‌రిటన్ పెషంట్స్, క్యాన్సర్‌తో బాధపడుతున్న పెషంట్స్‌ని ఏ విధమైన ఆరోగ్యసేవలు, వ్యాదిగ్రస్తున్ని ఇంటి వద్దనే చికిత్స అందించాలన్నారు. హైరిస్క్ పెషంట్‌లను జిల్లాకేంద్రంలోని గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రిలో పాలియేటివ్ కేర్‌కు పంపించాలని కోరారు. మిడ్‌లెవల్ హెల్త్ ప్రొవైడర్స్ ఆరోగ్య సేవలను గ్రామీణ ప్రాంతాలలో క్వాలిటీగా అందించాలని సూచించారు.

# మున్సిపాలిటీల్లో జరుగుతున్న పనుల్లో ప్రగతి రావాలి



## - నత్తనడకన జరిగితే చర్యలు తప్పవు

## - జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల

**కొత్తగూడెం, ఆగస్టు 30 – ప్రభాతవార్త:**

మున్సిపాలిటీల్లో జరుగుతున్న పనుల్లో ప్రగతి రావాలని, నత్తనడకన జరిగితే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. బుధవారం ఐడీవోసీ కార్యాలయం మినీ సమావేశ మందిరంలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణ, హరితహారం, సమీకృత మార్కెట్ల నిరానమణం, వైకుంఠ ధామాలు, టీఎస్‌బీపాస్, స్పోర్ట్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, పట్టణ ప్రగతి, సీఎం హామీలు, స్వేఛ్చసర్వేక్షన్ అర్బన్, ఇంటి పన్నులు వసూళ్ల తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతీ మున్సిపాలిటీలోని వార్డులను మోడల్‌గా వార్డులుగా తీర్చిదిద్దేందుకు 2 వార్డులను ఎంపిక చేయాలని, మురుగునీటి నిల్వలున్న ప్రాంతాల్లో దోమలు వ్యాపినత చెందకుండా బ్లీచింగ్ వేయాలని చెప్పారు. దోమలు వ్యాప్తి చెందకుండా నియంత్రణకు ఫాగింగ్ చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. డీఆర్‌సీసీ కేంద్రాల్లో పొడి వ్యర్థాలు విక్రయాలు చేపట్టాలని అన్నారు. స్వచ్ఛ వాహనాలు నిర్వహణ తీరును పరిశీలించిన కలెక్టర్



మరమ్మతులకు గురైన వాహనాలకు మరమ్మతులు నిర్వహించి వినియోగంలోకి తేవాలని చెప్పారు. హరితహారంలో నిర్దేశించిన మేర మొక్కలు నాటాలని అన్నారు. నాటిన ప్రతీ మొక్క సంరక్షణ చర్యలు చేపట్టడంతో పాటు జియో ట్యాగింగ్ చేయాలని అన్నారు. వారం రోజుల్లో హరితహారంలో కేటాయించిన లక్ష్యం మేర మొక్కలు నాటే ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు. మున్సిపాలిటీల్లోని 103 వార్డుల్లో బృహత్ పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేయాల్సి ఉన్నందున ఇప్పటి వరకు 91 పూర్తి చేసి 1,58,092 మొక్కలు నాటినట్లు చెప్పారు. 103 ప్రాంతాల్లో తెలంగాణకు క్రీడా ప్రాంగణాలు ఏరఠ్పాటు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 67 ప్రాంతాల్లో ప్రాంగణాలు ఏర్పాటు చేశామని, మిగిలిన 36 ప్రాంతాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అన్నారు. సమీకృత నాన్‌వెజ్ బ్లాకులు సెప్టెంబర్ నెలాఖరు వరకు పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఇల్లెందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూధన్ రాజు, మున్సిపల్ ప్రత్యేక అధికారులు అర్జున్, పురంధర్, ఆలీం, మున్సిపల్ కమీషనర్లు రఘు, స్వామి, కుమారస్వామి, ఉమామహేశ్వరరావు, ప్రజారోగ్య, ఈఈ రంజిత్, డీఈ శ్రీనివాస్, డీఈలు, ఏఈలు, టీపీవోలు పాల్గొన్నారు.

# 2, 3 తేదీల్లో ప్రత్యేక ఓటరునమోదు

## - పినపాక ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, ఐటీడీప పీవో ప్రతీక్‌జైన్

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 30 ః**



వచ్చేనెల 2, 3తేదీలలో ప్రత్యేక ఓటరునమోదు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పినపాక నియోజకవర్గ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్ అన్నారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. రాబోయే శాసనసభ ఎన్నికలు 2023 కొరకు ఈ నెల 21 ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటన జరిగిందన్నారు. ఈ నెల 26, 27తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఓటరునమోదు గురించి లేదా ఎన్నికలకు సంబంధించిన విషయాలపై సహాయం కొరకు మీపరిధిలోని బూత్‌లెవెల్ ఆఫీసర్ల(బీఎల్‌వో)లను సంప్రదించాలన్నారు. ప్రత్యేకంగా భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కార్యాలయంలో ఓటరుసహాయక కేంద్రం ఏర్పాటుచేయడం జరిగిందని, సదరు పినపాక నియోజకవర్గ ఓటర్లు 08743-232244 నెంబరుకు ఫోన్ ద్వారా కార్యాలయ పనివేళల్లో సంప్రదించాలని ఆయన తెలిపారు.

# మణుగూరు ఏరియాలో పర్యటించిన జీఎం(ఓసీపీ) డీవీఎస్‌ఎస్ రాజు

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 30 ః**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో జీఎం(ఓసీపీ) డీవీఎస్‌ఎస్ రాజు బుధవారం ఏరియా జీఎం దుర్గం రాంచందర్‌తో కలిసి పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన పీకేఓసీ, మణుగూరు ఓసీలను సందర్శించి వ్యూపాయింట్ ద్వారా అక్కడ యంత్రాల యొక్క పనితీరును పరిశీలించారు. ప్రతిఒక్కరు రక్షణసూత్రాలను తూచా తప్పకుండా పాటించాలని, ఎట్టిపరిస్థితులలో రక్షణను మరువద్దన్నారు. యంత్రాల యొక్క పనితీరు, వాటి సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలన్నారు. యంత్రాలకు అవసరమైన విడిభాగాలను కొనుగోలుచేసి వాటిపనితీరును పెంచుకోవాలన్నారు. అనంతరం ఏరియా జీఎం కార్యాలయంలో ఏరియా అధికారులు జీఎం(ఓసీపీ)ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం వీసం కృష్ణయ్య, ఏరియా అధికారులు నర్సిరెడ్డి, మాచరయ్య, శ్రీనివాసచారి, వీరభద్రుడు, రవీందర్, శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీల్లో డీపీవో ఆకస్మిక తనిఖీ

**చుంచుపల్లి, ఆగస్టు 30 – ప్రభాతవార్త:**

జిల్లా పంచాయతీ అధికారి లక్కినేని లక్ష్మీ రమాకాంత్ చుంచుపల్లి మండలంలోని ప్రశాంతినగర్, త్రీ ఇంక్లైన్ పంచాయతీలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రశాంతినగర్ పంచాయతీని సందర్శించి జరుగుతున్న అన్ని పారిశుధ్య పనులు తనిఖీ చేశారు. కాలువలు పూడిక తీయుట, ఖాళీ ఏరియాలలో పిచ్చి మొక్కలు క్లియర్ చేయడం, ఆయిల్ బాల్స్ వదులుట ఫాగింగ్ జరుగుతుందా లేదా అని తెలుసుకున్నారు. అనంతరం త్రీ ఇంక్లైన్ పంచాయతీని సందర్శించి రోజువారీ శానిటేషన్ పనులను పరిశీలించారు. డంపింగ్ షెడ్లను పరిశీలించి సేక్రిగేషన్ పనులు జరగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో గుంటి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు మదార్ బాషా, రఘు, ప్రశాంతినగర్ సర్పంచ్ పద్మ ఉన్నారు.

# సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

## - ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## - మణుగూరు మండలంలో రూ.6.67 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వవిప్ రేగా

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 30 ః**

రాష్ట్ర సమగ్రఅభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మండలం పగిడేరు పంచాయతీలో విస్తృతంగా పర్యటించి రూ. 6.67కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజాసంక్షేమమే రాష్ట్రప్రభుత్వ ధ్యేయమని, అన్నివర్గాలకు సీఎం కేసీఆర్ అండగా నిలుస్తున్నారని అన్నారు. రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధిని సాధిస్తూ పార్టీలకు అతీతంగా అన్నివర్గాలవారికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానికే




దక్కుతుందన్నారు. అన్నివర్గాల సంక్షేమానికి అండగా నిలుస్తున్న సీఎం కేసీఆర్‌ను ప్రజలందరూ ఆశీర్వదించి, అండగా ఉండాలన్నారు. తొలుత పగిడేరు పంచాయతీలోని శాంతినగర్ నుంచి కొడిశలకుంట వరకు రూ. 2కోట్ల వ్యయంతో నిర్మించనున్న బీటీరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తర్వాత సాంబాయిగూడెం నుంచి పగిడేరు వరకు రూ. 4.57కోట్ల వ్యయంతో నిర్మించే అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి అక్కడే రూ. 10లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, కార్యదర్శి బొలిశెట్టి నవీన్, బీఆర్‌ఎస్‌పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కొండాపురం మైన్ నందు రక్షణకమిటీ సమావేశం

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 30 ః**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కొండాపురం అండర్‌గ్రౌడ్ మైన్ నందు రక్షణకమిటీ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఫిట్ సెక్రెటరీ నాగెల్లి వెంకటేశ్వర్లు, సురేష్, పాండురంగయ్య, ఆర్.శ్రీనివాస్, ప్రేమ్‌కుమార్, శ్రీనివాస్, కృష్ణ, వినయ్, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రోత్సాహక పురస్కారం

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 30 ః**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-4లో వెల్డర్‌గా విధులు నిర్వహిస్తున్న గజ్జల రాజు కుమారుడు గజ్జల కిరణ్‌కుమార్ ఐఐటీ బనారస్ హిందూ యూనివర్సిటీ వారనాసి నందు 3వ సంవత్సరం బీటెక్ చవుదుతున్నందుకు గాను సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో రూ.1లక్ష ప్రోత్సాహక పురస్కారం బుధవారం ఏరియా ఎస్వోటూ జీఎం వీసం కృష్ణయ్య చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారప్రతినిధి, డీజీఎం(పర్సనల్) సలగల రమేష్, పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, టీబీజీకేఎస్ నాయకులు ఎస్కే.అబ్దుల్‌రవూఫ్ తదితరులు పాల్గొన్నారు.

